# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 04.03.2025

24 క్యారెట్లు 88,215.00 | కిలో వెండి 1,07,657.00 | 32 °C

సంపుటి:3 | సంచిక:133

www.vishalabharati.com


# వేశ్య కథకు 5 ఆస్కార్ అవార్డులు

- రికార్డులు బద్దలు కొట్టిన అనోరా
- ప్రపంచ వ్యాప్తంగా రూ.358 కోట్ల వసూళ్లు



విశాలభారతి, నేషనల్ బ్యూరో:

సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్. ఈ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ

..మిగతా 2 లో

# మల్క కొమురయ్య, శ్రీపాల్ రెడ్డి ఘన విజయం

## టీచర్ ఎమ్మెల్సీలుగా మల్క కొమురయ్య, శ్రీపాల్ రెడ్డి



- కరీంనగర్‌లో బీజేపీ అభ్యర్థిని వరించిన విజయం
- మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే తేలిన ఫలితం
- బీజేపీ అభ్యర్థికి 12,959 ఓట్లు
- పీఆర్‌టీయూ అభ్యర్థికి 7,182 ఓట్లు
- బీజేపీ శ్రేణుల సంబరాలు, టీచర్ల హర్షం
- నల్లగొండలో పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి గెలుపు
- రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో దక్కిన విజయం
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితంపై ఉత్కంఠ
- 40వేలకు పైగా చెల్లని ఓట్లు నమోదు

“ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు గెలిచారు. ఓ సామాన్యుడికి ఓటు వేసి అసలు సిసలైన తీర్పునిచ్చారు. తమ సమస్యలను పరిష్కరించగల సమర్థుడనే నమ్మకంతో ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని ఓ సాధారణ బీసీ బిడ్డను ఎన్నుకున్నారు. గత సాంప్రదాయాలను తోసిరాజని 'పెద్దసంఘాన్ని' మట్టి కరిపించి మల్క కొమరయ్యను తమ గొంతుకగా నిలబెట్టుకున్నారు. కేవలం 27 రోజుల్లోనే తనదైన శైలిలో ప్రచారంలోకి దిగిన కొమరయ్య.. ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతును, బీసీ సంఘాల మద్దతు కూడగట్టి సఫలీకృతులయ్యారు.

విశాలభారతి, కరీంనగర్

కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో సోమవారం ఉదయం నుంచి కొమరయ్య తన అధిపత్యం కొనసాగించారు. ప్రాధాన్యత క్రమంలో మొదటి, రెండవ విడత ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవ్వరికీ రాలేదు. ప్రాధాన్యత క్రమంలో 12073 ఓట్లను గెలుపు కోటాగా ప్రకటించారు. మొత్తం 25041 ఓట్లు పోలవగా.. బీజేపీ అభ్యర్థి కొమురయ్యకు 12,959, పీఆర్‌టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి 7182, టీపీటీఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్‌కు 2621, ఎస్‌టీయూ అభ్యర్థి కూర రఘోత్తం రెడ్డికి 428 ఓట్లు వచ్చాయి. మొత్తం 897 ఓట్లు చెల్లలేదు. 24144 ఓట్లను లెక్కించి గెలుపు కోటాను చేరిన బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్యను విజేతగా ప్రకటించారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలాసత్పతి బీజేపీ అభ్యర్థి కొమరయ్య గెలిచినట్లు ప్రకటించారు.

**మొదట్నుంచీ మద్దతు**

పెద్దపల్లి జిల్లాకు చెందిన బీసీ బిడ్డ కొమరయ్య ఎమ్మెల్సీ బరిలోకి దిగిన ఆదినుంచీ సానుకూల

..మిగతా 2 లో

# కృష్ణా, గోదావరిలో తెలంగాణ వాటా తేల్చండి

**ఆ తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతివ్వాలి**

- కృష్ణా జలాల్లో 70 శాతం తెలంగాణకు ఇవ్వాలి
- గోదావరిపై రాష్ట్ర ప్రాజెక్టులకు శాశ్వత కేటాయింపులు జరపాలి
- వాటాకు మించి ఏపీ నీటిని తరలించకుండా చూడండి
- టెలిమెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయండి
- అవసరమైతే వాటి ఖర్చు మేమే భరిస్తాం
- పాలమూరు, సీతారామ, సమ్మక్క సాగర్ ప్రాజెక్టులకు అనుమతులివ్వండి
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ వినతి

తెలంగాణ ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని రిక్వెస్ట్




విశాలభారతి, స్టేట్‌బ్యూరో:

కృష్ణా నదీ పరీవాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే 30 శాతం మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో ఉందని.. కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని కోరారు. తెలంగాణ వాటా నికర జలాలను తేల్చిన తర్వాతే గోదావరిపై ఏపీ నిర్మిస్తున్న ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. కేటాయింపులకు మించి ఏపీ నీటిని తరలించకుండా అడ్డుకోవాలని వినతిపత్రం సమర్పించారు.

కృష్ణా పరీవాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కేఆర్ఎంబీ పక్షపాత ధోరణితో ఏపీకి 66 శాతం, తెలంగాణకు 34 శాతం నీటిని

..మిగతా 3 లో



# 5 నిమిషాలు ఆలస్యమైనా ఓకే

- ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులకు వెసులుబాటు
- రేపటి నుంచి పరీక్షలు ప్రారంభం
- పరీక్షా కేంద్రం లొకేషన్‌కోసం హాల్‌టికెట్‌పై క్యూఆర్ కోడ్
- ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య
- హాజరుకానున్న 9.96 లక్షల మంది

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. సుమారు పది లక్షల మంది విద్యార్థులు రాయనున్నారు. ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. తొలిసారిగా హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీని సాయంతో ఎగ్జామ్ సెంటర్ ఎక్కడ ఉందో సులభంగా తెలుసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా 1532 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. 29,992 మంది ఇన్విజిలేటర్లు, 72 ఫ్లయింగ్ స్క్వాడ్, 124 సిట్టింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రశ్నా పత్రాలు, ఆన్సర్ షీట్లు జిల్లా కేంద్రాలకు చేరాయని, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమన్వయం

..మిగతా 3 లో



# అర్జెంట్‌గా పిల్లల్ని కనండి

- తమిళ ప్రజలకు సీఎం స్టాలిన్ విజ్ఞప్తి
- ఎంపీ స్థానాలు తగ్గొద్దంటే పిల్లల్ని కనాల్సిందే
- ఇటీవల వివాహ వేడుకలోనూ ఇదే తరహా వ్యాఖ్యలు

4 లో




# వినికిడి సమస్యలకు చెక్ పెడదాం..

- సాంకేతికతతో అధిగమిద్దాం
- ఈఎన్టీ సమస్యలను ఆరోగ్యశ్రీలోకి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో వినికిడి లోపం ప్రధానం
- వరల్డ్ హియరింగ్ దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

వినికిడి సమస్యలకు చెక్ పెట్టాల్సిన సమయం వచ్చిందని.. సాంకేతికతతో వాటిని అధిగమిద్దామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ

..మిగతా 3 లో



# రేవంత్ సీఎం పదవి పోయినట్లే..

- డిసెంబర్‌లో సీఎం మార్పు తథ్యం
- మీనాక్షికి రాహుల్ ఇచ్చిన టాస్క్ అదే
- ప్రస్తుత మంత్రుల్లోనే ఒకరికి సీఎం పదవి
- బీజేఎల్పీ నేత ఏలేటి సంచలన వ్యాఖ్యలు

3 లో

# ఆస్తి కోసం కన్న తల్లిని కసా కసా పొడిచి...

## దారుణంగా హతమార్చిన కొడుకు

- సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో ఘటన
- నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మనవ సంబంధాలు మంటగలిసిపోతున్నాయి. ఆస్తుల కోసం అన్నదమ్ముల మధ్య గొడవలంటే సరే అనుకోవచ్చు, కానీ, నవమాసాలు మోసి, కనీ పెంచి ఇంత వాళ్ల వాళ్లను చేసిన తర్వాత కూడా ఆస్తి కోసం ఓ కొడుకు కన్నతల్లిని కడతేర్చాడు. ఈ ఘటన ఎక్కడో కాలు సంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. కేవలం ఆస్తి కోసం తల్లితో గొడవపడిని ఓ 26 ఏళ్ల కొడుకు తల్లి అనే కనికరం

..మిగతా 3 లో

# మహిళలకు రూ.2500 ఇవ్వాల్సిందే

- మార్చి 8లోగా ప్రకటన చేయాలి
- లేదంటే సోనియాకు లక్ష పోస్టు కార్డులు పంపిస్తాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా లోకాన్ని మోసం చేయాలని ప్రయత్నం

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
04.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# వేశ్య కథకు 5 ఆస్కార్ అవార్డులు

తరువాయి భాగం: తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది. ఈ ప్రతిష్ఠాత్మక ఆస్కార్ వేడుకల్లో 'అనోరా' అనే రొమాంటిక్ చిత్రం పేరు మార్మోగిపోయింది. ఆస్కార్ వేదికపై దాదాపు ఐదు విభాగాల్లో విజయాన్ని అందుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ స్క్రీన్ ప్లే, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో పురస్కారాలను అందుకుంది. 'రెడ్ రాకెట్', 'ది ఫ్లోరిడా ప్రాజెక్ట్' వంటి చిత్రాలను తీసిన సీన్ బేకర్ 'అనోరా'కు దర్శకత్వం వహించారు. మైకీ మ్యాడిసన్, మార్క్ ఎడిల్జియన్, యురా బోరిసావ్ ప్రధాన పాత్రల్లో నటించారు. గతేడాది అక్టోబర్ నెలలో ఇది విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. దాదాపు రూ.358 కోట్లు వసూలు చేసింది. అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లిపోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ.



# ప్రభుత్వ నిబంధనలు పేదలకేనా..?

- పెద్దలు తప్పు చేస్తే శిక్షలుండవ్, చర్యలుండవా..!
- పేదలపై రెవెన్యూ అధికారుల వైఖరి స్పష్టం చేయాలి
- పేదలు కొనుగోలు చేసిన ప్లాట్లను అప్పగించాలి
- ఆర్డీవో, కలెక్టర్, రెవెన్యూ మంత్రికి ఫిర్యాదు చేస్తాం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రవీంద్రచారి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యవహరించే అధికారులు అందరిపట్ల ఒకేవిధానంతో పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రచారి సూచించారు. పేదలకు, పెద్దలకు వేరువేరుగా రెవెన్యూ నిబంధనలు లేవని అధికారులకు సున్నితంగా హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండల పరిధిలోని ముదిరాజ్ కాలనీలోని ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డ్ భూముల్లో సీపీఐ పార్టీ ఎల్బీనగర్ కన్వీనర్ సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రచారి సోమవారం పర్యటించారు. అనంతరం రవీంద్రచారి మాట్లాడుతూ... హయత్‌నగర్ ఆన్మగల్ రెవెన్యూ పరిధిలోని 255 సర్వే నెంబర్లో 75 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగు చేసుకునేందుకు పేదలకు అసైన్డ్ చేసిందన్నారు. ఈ అసైన్డ్ భూమిని రైతులు ఆర్థిక అవసరాల కోసం పేద, మధ్య తరగతి కుటుంబాలకు 40 గజాల నుంచి 70 గజాల వరకు విక్రయాలు జరిపినట్లు తెలిపారు. ఆ పేదలకు విక్రయించిన భూమిలోకి వాళ్లను వెళ్లనివ్వకపోవడం దారుణమన్నారు. గతంలో హెచ్ఎండీఏకి ఈ ప్రభుత్వ భూమిని అభివృద్ధి కోసం అప్పగించాలని స్థానిక నియోజకవర్గ ప్రజాప్రతినిధి రైతులతో చేతులు కలిపినట్లు కొనుగోలుదారులు వివరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిలో కొనుగోలు చేసిన పేదలను పోజిషన్‌లోకి వెళ్లకుండా రెవెన్యూ అధికారులు అడ్డుకుంటున్నారని.. అదే సర్వే నెంబర్‌లో మరోవైపు పెద్దలు కబ్జాలు చేసుకొని ఇండ్లు నిర్మిస్తే మౌనంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. పేదలకు, పెద్దలకు రెవెన్యూ చట్టం ఒకే విధంగా పనిచేయాలని ఘాటుగా హెచ్చరించారు. హెచ్ఎండీఏకి అప్పగించిన భూమిని క్యాన్సిల్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇప్పటికైనా కాయకష్టం చేసి కొనుగోలు చేసిన పేదలకు ప్లాట్లు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రెవెన్యూ అధికారుల తీరు మారకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ భూ వ్యవహారంలో అక్రమాలకు పాల్పడిన అధికారులను సైతం వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు. సుమారుగా 200 మంది పేదలు అసైన్డ్‌దారుల వద్ద కొనుగోలు చేశారని, వాళ్లను ఇబ్బంది పెట్టడం సరైన విధానం కాదని తెలిపారు. ఇదే 255 సర్వే నెంబర్‌లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో వివరించాలని కోరారు. పేదల పక్షపాతిగానే భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని సీపీఐ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ సామిడి శేఖర్ రెడ్డి అన్నారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. అన్యాక్రాంతమవుతున్న వేల ఎకరాల భూమిని కాపాడటంలో రెవెన్యూ అధికారులు శ్రద్ధ వహించాలి కానీ.. పేద, మధ్య తరగతి కుటుంబాలు జీవనం సాగించేందుకు ప్రభుత్వ భూమిలో గూడు నిర్మించుకుంటే రెవెన్యూ చట్టాలు గుర్తుకు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిని వ్యాపారులకు అప్పగిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం సాధారణ ప్రజలపై అధికారులు ప్రతాపం చూపించడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బాతారాజు నర్సింహ్మా, హయత్ నగర్ డివిజన్ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, హయత్‌నగర్ మండల కార్యదర్శి శ్రీదేవి, సహాయ కార్యదర్శులు శోభన్, అరుణ్, కౌన్సిల్ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఫీజుల దోపిడీ అరికట్టేదెప్పుడు..?

సందర్భం సమయం.





గడ్డం శ్యామ్, ఎడిటర్,

కేసీఆర్ పదేళ్ల పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు పుట్టగొడుల్ల పుట్టుకొచ్చాయి. వారి ధనార్జనకు ప్రతి సం" పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఒక వైపు టీచర్స్ రిక్రూట్‌మెంట్ లేక, మరోవైపు కనీస మౌలిక వసతుల లేక వేలసంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి. సకాలంలో ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల కాక ప్రైవేట్ విద్యసంస్థల ఫీజు వేధింపులకు ఎంతో మంది విద్యార్థులకుపై చదువులు చదవలేక ఆగిపోయారు. చదువుకున్నా విద్యార్థులు ఉద్యోగన్వేషణకు సర్టిఫికెట్స్ ఇవ్వకుంటే మరికొంత విద్యార్థులు అవస్థలు పడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంతంత మాత్రమే. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మేధావులు, కెసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గత ఎన్నికల్లో పనిచేశారు.

మారే రాష్ట్రంలో లేనివిధంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులకు వ్యతిరేకంగా తల్లిదండ్రులు సంఘాన్ని ఏర్పాటు చేసుకొని పోరాడాయి.

ఇప్పటి విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ గారూ తెలంగాణ ప్రభుత్వ విద్య అధ్వనస్థితిపై తన ఆవేదనను వ్యక్తం చేశారు. కమిషన్ సభ్యులు పిఎల్ విశ్వేశ్వరావు గారు కూడా ప్రభుత్వ విద్యపై మాట్లాడారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ను ఓడించడమే లక్ష్యంగా ప్రజాసంఘాలను కూడగట్టుకొని రాష్ట వ్యాప్తంగా బస్ యాత్ర నిర్వహించి కేసీఆర్ ను ఓడించారు.

కేసీఆర్ పోయి రేవంత్ రెడ్డి పాలన వచ్చింది. అకునూరి మురళీ లాంటి వాళ్ళు విద్యా కమిషన్ చైర్మన్ అయ్యారు. దీంతో ప్రభుత్వ విద్యా బలోపేతం అవ్వుంది. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలు అవుతాయని తల్లిదండ్రులు ,విద్యార్థులు, ప్రజలు సహజంగానే ఆశించారు.వాళ్ళ ఆశలు దుదిపింజల్ల ఎగిరిపోవడానికి ఎంతో కాలం పట్టలేదు. " కొత్త సీసాలో పాత సరాయి" చందంగా కేసీఆర్ పాలనకు యే మాత్రం తీసిపోని విధంగా రేవంత్ రెడ్డి పాలన తయారైంది.

మొన్నీ ఈమధ్య హయత్ నగర్ పరిధిలోని జీ స్కూల్ యాజమాన్యం నిర్దాక్షిణ్యంగా స్కూల్ ఫీజులు అమాంతం 30%, 50% పెంచారు. ఒకేసారి అంత మొత్తం పెంచితే ఎలాగ..? కొంచం తగ్గించండనివిద్యార్థుల తల్లిదండ్రులు పలుమార్లు స్కూల్ యాజమాన్యాన్ని కోరారు. అనేక సార్లు అభ్యర్థించారు. యాజమాన్యంలో యే మాత్రం చలనంలేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు వందల సంఖ్యలో స్కూల్ సమీపంలోని హైదరాబాద్, విజయవాడ హైవేపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ యాజమాన్యం దోరణిలో మార్పు రాలేదు. జీ స్కూల్ తల్లిదండ్రుల ఆందోళన ఫలితంగా ఇప్పుడు చర్చలోకి వచ్చింది.

అలా రాష్ట వ్యాప్తంగా అనేక స్కూల్లో విచ్చలవిడిగా ఫీజులు పెంచారు. కార్పొరేట్ ఇంటర్ కాలేజీల దందా అంతే స్థాయిలో కొనసాగుతుంది. పదవ విద్యార్థుల పరీక్షలన్నా మొదలు కాలేదు. అప్పుడే అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయి. ఇప్పుడు అడ్మిషన్ తీసుకుంటే ఫీజు రాయితీ ఉంటుంది. తర్వాత ఫీజు పెరుగుతుంది అంటూ చై,నా ( శ్రీ చైతన్య, నారాయణ) విద్యసంస్థల ఏజెంట్లు రంగంలోకి దిగారు. ఫలితంగా తల్లిదండ్రుల తమ పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివించాలంటే కనీస మౌలిక వసతుల లేమి, మరోవైపు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపోడ స్కూల్స్, ఇంటర్, డిగ్రీ కళాశాలలు లేక ఇంకోవైపు,కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల భరించలేక నానాపాట్లు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరంభ శూరత్వంగా ప్రకటించిన ప్రభుత్వ విద్యా బలోపేతం, కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.లేదంటే ప్రజా ఆగ్రహంలో కొట్టుకపోకతప్పదు.

# మహిళలకు రూ.2500 ఇవ్వాల్సిందే

తరువాయి భాగం:



చేస్తే కాంగ్రెస్ పార్టీని మట్టికరిపిస్తామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురసరించుకొని ఈ నెల 8వ తేదీలోగా మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వడంతోపాటు అన్ని హామీలపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న విమానాశ్రయానికి రాణి రుద్రమదేవి పేరు పెట్టాలని సూచించారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవటంలో భాగంగా కవిత సోమవారం పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10 వేల పోస్టు కార్డులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హామీల అమలుపై మార్చి 8లోగా ప్రకటన చేయకపోతే 10 వేల మంది మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామని, అన్ని గ్రామాల్లో మహిళలను కూడగట్టి లక్షలాది పోస్టుకార్డులను తయారు చేసి సోనియాగాంధీకి పంపిస్తామని తెలిపారు. మహిళల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని, మహిళలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర లేదని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి చెందిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో మహిళా అంశాలపై ఎందుకు మాట్లాడడంలేదని నిలదీశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లాకు ఒక పెట్రోల్ పంపును ఏర్పాటు చేయిస్తే ఆ జిల్లాలో ఉండే వేల మంది మహిళా సంఘాల సభ్యులకు పెద్దగా లాభం ఉండదని, అందువల్ల మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే కార్యక్రమాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. యువతులకు సూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలని, ఈ పథకాలన్నింటినీ మార్చి 8న ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# కొమురయ్య, శ్రీపాల్ రెడ్డి ఘన విజయం

తరువాయి భాగం:





శ్రీపాల్ రెడ్డి విజయ సంకేతం

మద్దతు లభించింది. తెలంగాణవ్యాప్తంగా బీసీవాదం బలంగా వినిపిస్తుండడం కూడా దోహదపడిరది. పలు బీసీ సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు రోజురోజుకూ ఆయనకు మద్దతు ప్రకటించాయి. బిజెపి పార్టీ అనుబంధ సంఘాలూ సపోర్ట్ చేశాయి. టీచర్ల సమస్యలపైనే ప్రధానంగా ప్రస్తావించడం, వాటికి పరిష్కార మార్గాలు చూపుతానని హామీనివ్వడం, మాటలతో కాదు చేతలతోనే చూపుతానంటూ ఘంటాపథంగా ప్రకటించడం ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఈ నేపథ్యంలో ఆయన వెళ్లిన ప్రతిచోట ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి అపూర్వ స్పందన లభించింది. ప్రచారంలో సరికొత్త ప్రణాళికలు, ప్రత్యర్థులకు దీటుగా ఎత్తుకు పైఎత్తులు వేయడంలో కొమరయ్య విజయవంతమయ్యారు. వేలాదిమంది కార్యకర్తలు కూడా ప్రచారంలో దూసుకెళ్లారు. అందుకే కొద్ది రోజుల వ్యవధిలోనే కొమరయ్య అందరి దృష్టిని ఆకర్షించి ఉపాధ్యాయుల గొంతుకగా విజయ దుందుభి మోగించారు.

**నల్లగొండలో శ్రీపాల్ రెడ్డి గెలుపు..**

పెద్దపల్లి జిల్లాకు చెందిన బీసీ బిడ్డ కొమరయ్య ఎమ్మెల్సీ బరిలోకి దిగిన ఆదినుంచీ సానుకూల మద్దతు లభించింది. తెలంగాణవ్యాప్తంగా బీసీవాదం బలంగా వినిపిస్తుండడం కూడా దోహదపడిరది. పలు బీసీ సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు రోజురోజుకూ ఆయనకు మద్దతు ప్రకటించాయి. బిజెపి పార్టీ అనుబంధ సంఘాలూ సపోర్ట్ చేశాయి. టీచర్ల సమస్యలపైనే ప్రధానంగా ప్రస్తావించడం, వాటికి పరిష్కార మార్గాలు చూపుతానని హామీనివ్వడం, మాటలతో కాదు చేతలతోనే చూపుతానంటూ ఘంటాపథంగా ప్రకటించడం ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఈ నేపథ్యంలో ఆయన వెళ్లిన ప్రతిచోట ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి అపూర్వ స్పందన లభించింది. ప్రచారంలో సరికొత్త ప్రణాళికలు, ప్రత్యర్థులకు దీటుగా ఎత్తుకు పైఎత్తులు వేయడంలో కొమరయ్య విజయవంతమయ్యారు. వేలాదిమంది కార్యకర్తలు కూడా ప్రచారంలో దూసుకెళ్లారు. అందుకే కొద్ది రోజుల వ్యవధిలోనే కొమరయ్య అందరి దృష్టిని ఆకర్షించి ఉపాధ్యాయుల గొంతుకగా విజయ దుందుభి మోగించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితంపై ఉత్కంఠ

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక కౌంటింగ్ కొనసాగుతోంది. కాంగ్రెస్ తరపున నరేందర్ రెడ్డి, బీఎస్పీ తరపున ప్రసన్న హరికృష్ణ, బీజేపీ నుంచి అంజిరెడ్డి పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికలో మొత్తం 2లక్షల 50 వేలకు పైగా ఓట్లు పోలైతే 40 వేలకు పైగా ఓట్లు చెల్లనివి ఉండటంతో ఉత్కంఠగా మారింది. సోమవారం రాత్రి వరకూ చెల్లని ఓట్ల విభజన జరుగుతూనే ఉంది. ఇవాళ మధ్యాహ్నానికి చెల్లని ఓట్ల విభజన పూర్తయ్యే అవకాశం ఉంది. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. చెల్లని ఓట్లతో ఫలితాలు తారుమారయ్యే అవకాశముంటుందని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చెల్లని ఓట్లు ఎవరికి నష్టం కలిగిస్తాయో, ఎవరికి లాభం చేస్తాయో చెప్పలేని స్థితిలో అందరిలో టెన్షన్ మొదలైంది.





విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
04.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# హత్యకేసును ఛేదించిన పోలీసులు

మణుగూరు, విశాలభారతి:

మండలంలో దుర్గా కంపెనీలో పనిచేసే యువకుడి హత్య కేసు మిస్టరీ ను పోలీసులు ఛేదించి నిందితుడిని సోమవారం అరెస్టు చేశారు.ఈ మేరకు మణుగూరు డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ రవీందర్ రెడ్డి, సిఐ సతీష్ కుమార్, ఎస్సై మేడ ప్రసాద్, ఎస్సై రంజిత కుమార్ ,నిందితుడి వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 27 న రాత్రి మణుగూరు దుర్గా ఓసి కంపెనీ లో మెకానిక్ హెల్పర్ గా పనిచేస్తున్న మధ్యప్రదేశ్ కు చెందిన ముని ప్రసాద్ విశ్వకర్మ క్యాంపు సమీపంలో హత్యకు గురి అయిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై 28.2.2025 దుర్గా కంపెనీ మేనేజర్ ముత్తు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్. దర్యాప్తులో భాగంగా మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం మరియు డాగ్ స్క్వాడ్ లతో క్యాంపు చుట్టుపక్కల అనుమానితుల ఆధారాల కోసం వెతకడం జరిగింది. ఎస్సై ప్రసాద్, ఎస్సై రంజిత్, ట్రైని ఎస్సై మనీషా లతో మూడు బృందాలుగా ఏర్పడి చుట్టుపక్కల బెల్ట్ షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల లో మృతుడు తిరిగిన చోట్ల సీసీ కెమెరాలలో అనుమానితుల గురించి వెతకే క్రమంలో మార్చి 2 న ఈ కేసులో అనుమానితులు గా ఉన్న గుజరాత్ రాష్ట్రానికి చెందిన పరమ్ వినోద్ సింగ్(19) మహదివ్య గ్రామం, గోగాంబ మండలం, గుజరాత్ (పంచ మహా జిల్లా) గుజరాత్ (రాష్ట్రం) తగిన ఆధారాలతో విచారించగా అతడు నేరాన్ని ఒప్పుకున్నాడు. కేసును ఛేదించిన ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ తో పాటు అతనికి సహకరించిన ఎస్సైలు ప్రసాద్, రంజిత్ మరియు ట్రైనీ ఎస్ఐ మనీషా సిబ్బంది వీర, షమీం, రామారావు లను డీఎస్పీ అభినందించారు.

# ఆలస్యమైనా ఓకే

తరువాయి భాగం:చేసుకుంటూ పరీక్షల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. విద్యార్థులు హాల్ టిక్కెట్లను ఇంటర్ బోర్డ్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు 8.45 వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరిన కృష్ణ ఆదిత్య.. ఒకటి, రెండు నిమిషాలు ఆలస్యమైన వారిని సైతం అనుమతిస్తామని స్పష్టం చేశారు. మార్చి 5న ప్రారంభమయ్యే జూనియర్ ఇంటర్ పరీక్షలు ఈనెల 24న ముగుస్తాయి. అలాగే, సీనియర్ ఇంటర్ పరీక్షలు మార్చి 6 నుంచి మొదలై ఈనెల 25 వరకు జరుగుతాయి.

# దేవాలయ నిర్మాణాల్లో ధ్వజ స్తంభానికే విశేష ప్రాముఖ్యత

సూర్యాపేట,విశాలభారతి:

దేవాలయాల్లో ఎన్ని దేవతామూర్తులను ప్రతిష్టించిన ధ్వజస్తంభం లేకపోతే దానికి ప్రాముఖ్యత ఉండదని శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో నూతన జీవ ధ్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులనుదేశించి అనుగ్రహ భాషణము చేశారు. మనం ఒక్కరమే భగవాన్ నామ స్మరణ ఏకమే కాకుండా పదిమందితో నామ స్మరణ చేయించిన రోజునే హిందూ ధర్మాన్ని కాపాడుకోగలుగుతామని తెలిపారు. భగవంతుడు తన శక్తినంత ధ్వజంలో లీనం చేస్తాడని అందుకే ధ్వజస్తంబాన్ని పూజించన తరువా తనే భగవంతుని దర్శించుకోవాలన్నారు. భగవంతుడు మానవ రూపంలో అవతరించిన మొదటి అవతారం వరాహ అవతారం అని, వరాహుడు భూమి నుంచి చీల్చుకొని వచ్చినందున ధ్వజస్తంభమును భూమిలో నిలబెడతామన్నారు. నరసింహస్వామి తన భక్తునికి స్తంభాన్ని చీల్చుకొని వచ్చి దర్శనమిచ్చాడని అందుకే ధ్వజస్తంభం విష్ణుమూర్తితో సమానమన్నారు. రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున ఉదయం 10 గంటల ఐదు నిమిషములకు స్వామి యంత్ర ప్రతిష్ట నిర్వహించారు. వేద పండితులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ పునర ప్రతిష్ట సందర్భంగా బింబస్థాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజలు కళాన్యాసం, కళా హోమం, దృష్టి దేని దర్శనం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన మహోధాశిర్వచనం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు శాంతి కళ్యాణము నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి ధ్వజస్తంభన ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పరిపాలిత దేవాలయాల ధర్మాధికారి ఎంఎల్ఆర్ గుప్తా , స్వామి జిపిఏ మాజీ పోలీసు అధికారి పానుగంటి చంద్రమౌళి,దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ తో పాటు కమిటీ సభ్యులు, భక్తులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆస్తి కోసం కన్న తల్లిని కసా కసా పొడిచి...

తరువాయి భాగం:

లేకుండా కత్తితో విక్షణారహితంగా దాడి చేసి, ఆమె నిండు ప్రాణాలను బలగొన్నాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. కన్న కొడుకే ఆస్తి కోసం తల్లి పాలిట యముడైన ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని డివినోస్ విల్లాస్ లో రాధిక కుంటుంబం నివాసం ఉంటోంది. ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డి (26) మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలోనే ఆస్తి కోసం తరచూ కుటుంబ సభ్యులతో గొడవ పడుతుండేవాడు. సోమవారం తెల్లవారు జామున తల్లి రాధికతో ఆస్తి కోసం గొడవ పడిన కార్తీక్ విక్షణ కోల్పోయి కత్తితో దాడి చేశాడు. కొడుకు నుంచి ఊహించని ఈ పరిణామంతో ఆ తల్లి షాక్‌కు గురైంది. కార్తీక్ దాడిలో తీవ్రంగా గాయపడి, రక్తపు మడుగులతో ఉన్న రాధికను కుటుంబ సభ్యులు హుటాహుటిన నల్లగండ్ల లోని సిటిజన్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాధిక మృతి చెందింది. సమాచారం అందుకున్న కొల్లూరు పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడి కార్తీక్‌ను అదుపులోకి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. పోస్టుమార్టం నిమిత్తం రాధిక మృతదేహాన్ని పటాన్‌చెరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# కృష్ణా, గోదావరిలో తెలంగాణ వాటా తేల్చండి



తరువాయి భాగం:

కేటాయించిందని, ఫలితంగా, అనేక సంవత్సరాలుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం తమకు కేటాయించిన మొత్తానికి మించి నీటిని ఏపీ తరలించుకుపోతోందని ఆరోపించారు. ఇకపై ఏపీ తనకు కేటాయించిన వాటాకు మించి కృష్ణా నీటిని తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కృష్ణా ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలిమెట్రీ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని పునరుద్ఘాటించారు.

''పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించాం. అయినా, అనుమతులు ఇవ్వడానికి ఆలస్యం చేస్తున్నారు. అలాగే, సీతారామ ఎత్తిపోతలు, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు కూడా అనుమతులు ఇవ్వలేదు. కానీ, న్యాయస్థానాల పరిధిలో ఉన్న అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారు. సీతారామ, సమ్మక్క సాగర్‌లకు సీడబ్ల్యూసీ, సాంకేతిక సలహా మండలి అనుమతులు ఇప్పించాలి'' అని కోరారు. పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం బనకచర్ల పథకానికి రూపకల్పన చేసిందని, దీనికి సీడబ్ల్యూసీ, జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ అనుమతుల్లేవని తెలిపారు. అపెక్స్ కౌన్సిల్లోనూ దీనిపై ఎటువంటి చర్చ జరగలేదని గుర్తు చేశారు. గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి తేల్చి చెప్పారు. పాలమూరు, సీతారామ, మొడికుంటవాగు, చనాఖా కొరటా, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు ఏఐబీపీ కింద ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

**అదనపు జలాలను వాడుకుంటామనడం సరికాదు**

సమ్మక్క సాగర్, సీతారామ సహా ఇతర ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదని, అలాంటప్పుడు గోదావరిలో అదనపు నీళ్లున్నాయని, సముద్రంలో కలిసే ఆ నీళ్లను ఉపయోగించుకుంటామని ఆంధ్రప్రదేశ్ చెప్పడం సరికాదని సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. ''తెలంగాణలో శాశ్వత ప్రాజెక్టులకు పూర్తిస్థాయి కేటాయింపులు జరిగిన తర్వాతే.. వరద జలాలు ఉన్నాయా? లేదా అనేది లెక్క తేలుతుంది. గోదావరిపై నిర్మిస్తున్న తెలంగాణ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాతే ఇతర ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. సమ్మక్క బరాజ్, సీతారామ ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ తుది అనుమతి రాలేదు. వాటిపై ఏపీ అభ్యంతరాలు చెబుతోంది. సముద్రంలో కలుస్తున్న గోదావరి వరద జలాలను బనకచర్ల ద్వారా కృష్ణా బేసిన్‌కు తరలిస్తామని చెబుతోంది. అలాంటప్పుడు తెలంగాణ ప్రాజెక్టులపై ఎందుకు అభ్యంతరాలు చెబుతోంది'' అని ప్రశ్నించారు. గతంలో జరిగిన పొరపాటు కారణంగా కృష్ణా జలాల్లోని 811 టీఎంసీల్లో ఏపీ 512 టీఎంసీలు వినియోగిస్తుంటే.. తెలంగాణ కేవలం 299 టీఎంసీలకే పరిమితమైందని, తెలంగాణ ప్రాజెక్టులు పూర్తికాకపోవడమే దీనికి ప్రధాన కారణమని చెప్పారు. గోదావరి వరద జలాల లెక్క తేలిన తర్వాత తమ ప్రాజెక్టులకు సంబంధించి ఏపీ డీపీఆర్‌లు ఇవ్వాలని, వాటిపై చర్చ జరిపి తమ అభ్యంతరాలను చెబుతామని తెలిపారు. కృష్ణా నది విషయంలో ఏ సమస్యనైతే ఎదుర్కొంటున్నామో, అలాంటి సమస్యనే గోదావరి విషయంలోనూ ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా లేమని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓఅండ్ఎం) విజయ్ భాస్కర్‌రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సీఎం పదవి పోయినట్లే..

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మారిందంటే ఇంకా మారేది సీఎం రేవంత్ రెడ్డేనని ఆయన స్పష్టం చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 'మిషన్ సీఎం చేంజ్' టాస్క్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారని తెలిపారు. అయితే గతంలో తాను ఇదే విషయాన్ని స్పష్టం చేశానని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి డిసెంబర్‌లోపు ముఖ్యమంత్రి మార్పు తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. కుంభకోణాలతోపాటు ఇతర ట్యాక్స్‌లపై కాంగ్రెస్ పార్టీలో కథలు, కథలుగా చెప్పుకొంటున్నారన్నారు. అయితే కేబినెట్ లో కలహాలు నడుస్తున్నాయని తెలిపారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అంటే తెలంగాణ ఆడబిడ్డలు కాదని.. ఢిల్లీ ఆడబిడ్డ మీనాక్షి నటరాజన్ చేతిలో తన భవిష్యత్తు ఉందని రేవంత్ రెడ్డి చెప్పకనే చెప్పారంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు. సీఎం మార్పుపై గ్రౌండ్ ప్రిపేర్ చేయడానికి మీనాక్షి నటరాజన్ తెలంగాణకు వచ్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మార్చి కేబినెట్‌లోని ఓ నేతలకు ఆ బాధ్యతను అప్పగిస్తారని వివరించారు. మొన్నటి వరకు కన్వర్టెడ్ బీసీ అన్నారని ఆయన గుర్తు చేశారు.

ఇక సీఎం రేవంత్ రెడ్డి నరం లేని నాలుక ... ఎప్పుడు ఏమైనా మాట్లాడుతాడంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారుతో పాటు కేబినెట్ సైతం గాడి తప్పిందని విమర్శించారు. మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నారన్నారు. రాజు.. సామంత రాజు తరహాలో వ్యవహరిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఒక్క మంత్రి సైతం తనను లెక్క చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పుకున్నారని గుర్తు చేశారు. ఫిబ్రవరి 17వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లాడని... దాదాపు ఆరేడు నెలల తర్వాత పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇచ్చారని వివరించారు. ఆ తర్వాత బయటకు వచ్చి ఎవరో తన కుర్చీపై కన్నేశారని చెప్పడమంటే.. రాహుల్ గాంధీ ఎలాంటి ఇండికేషన్ ఇచ్చారో అర్థమవుతుందన్నారు. కొందరు మంత్రులు తన సీఎం కుర్చీపై కన్నేశారని.. కేబినెట్ మంత్రులు తన మాట వినడం లేదన్నారు. సీఎంను పని చేయనీయకుండా, ఆయన కుర్చీపై కన్నేసిందెవరని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు.

భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు.. ఈ కుర్చీపై కన్నేశారా? అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డికి వారు సహకరించడం లేదా? అని సందేహం వ్యక్తం చేశారు. వీరి మధ్య మూటల పంచాయితీ తోనేనా లేక మరేదైనా కారణముందా? అని ప్రశ్నించారు. ఆ క్రమంలోనే సీఎంను ఎస్ఎల్బీసీ వద్దకు రానీయ లేదన్నారు. తాము వెళ్లి స్టేట్‌మెంట్ ఇస్తే.. ఆ తర్వాత 8 రోజులకు దుర్ఘటన చోటు చేసుకున్న ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారన్నారు. సీఎంకు ఎక్కడికక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెక్ పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ఎప్పటి సమాచారాన్ని అప్పుడు ఢిల్లీకి చేరవేస్తున్నది ఉత్తమ్ కుమార్ రెడ్డి అని ఆ పార్టీ నేతలే అనుకుంటున్నారన్నారు.

# వినికిడి సమస్యలకు చెక్ పెడదాం..



తరువాయి భాగం:

శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఒక శబ్దాన్ని వినగలగడం భగవంతుడు మనందరికీ ఇచ్చిన గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు. కానీ కొన్ని ప్రత్యేక సమస్యలు వల్ల మన సమాజంలోనే కొంతమంది వినికిడి లోపాన్ని కల్గి ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ మా ఇ.ఎన్.టి ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరైన పోస్టర్‌ను ఆవిష్కరించారు. శస్త్ర చికిత్సను విజయవంతం చేసుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం వైద్యులను సత్కరించి, ప్రసంగించారు. వినికిడి సమస్యలు ఉన్న వారికి మనమంతా అండగా నిలిచి సహకరించాల్సిన అవసరం చాలా ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఈరోజు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో వినికిడి లోపమనే సమస్య కూడా చాలా ప్రధానమైనదని చెప్పారు. ఈ సమస్య వల్ల ప్రపంచవ్యాప్తంగా... ముఖ్యంగా మన దేశంలోనూ ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రపంచ జనాభాలో 5% కంటే ఎక్కువ మందికి (సుమారు 43 కోట్లు) వినికిడి లోపంతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయని స్పష్టం చేశారు. 2050 నాటికి 70 కోట్లకు పైగా వ్యక్తులు, లేదా ప్రతి పది మందిలో ఒకరు, వినికిడి లోపంతో బాధపడుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాలు వెల్లడిస్తున్నట్టు వివరించారు. సాధారణంగా చెవి వ్యాధుల చుట్టూ ఉన్న అపోహలు తొలగించేందుకు నడుం బిగించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. వినికిడి లోపానికి గల అనేక కారణాలను సరైన జాగ్రత్తతో నివారించవచ్చని చెప్పారు. వినికిడి లోపం ఉన్నవారికి సకాలంలో, తగిన మేరకు చికిత్స చేయించుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయవచ్చని చెప్పారు. సరైన చర్యలు తీసుకుంటే బాల్యంలో కనీసం 60% వినికిడి లోపాన్ని నివారించవచ్చని అన్నారు. దీనికి కావాల్సిందల్లా అవగాహన మాత్రమేనని చెప్పారు. మా ఇ.ఎన్.టి లో 700 పైగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడం హర్షణీయమని అన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రజలకు సేవ చేసే ప్రయత్నానికి ప్రభుత్వ సహకారం ఎప్పుడూ ఉంటుదని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఏ వ్యాధికైనా ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవాలని.. దీనికి ప్రభుత్వ,ప్రైవేటు రంగాలకు సంబంధించిన వారితో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకారం తీసుకుని అవగాహన కల్పిస్తూ, ఈ వ్యాధి నియంత్రణకు కలసి కట్టుగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే మానవతా దృక్పథంతో ఆలోచించి రూపాయికే వైద్యం అందించే వైద్యునిగా పేరుపొందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకూ ఇవే వైద్య సేవలు అందాలనే తపనతో ఆరోగ్యశ్రీకి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఈ శస్త్ర చికిత్స విధానం అందరికీ అందాలనే అంశంపై మంత్రివర్గంతో పాటు సందర్భం వచ్చినప్పుడు ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానని.. ఆరోగ్యశ్రీలో ఈ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విషయాన్ని ప్రస్తావిస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మా ఈఎన్టీ గ్రూప్ చైర్‌పర్సన్ సునీత కుమార్, ఆసుపత్రి ఎండీ మేఘనాథ్, ఈఎన్టీ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
04.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## అర్జెంట్‌గా పిల్లల్ని కనండి

విశాలభారతి, స్టేట్‌బ్యూరో: లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. "నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి" అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. "పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు.



# బెల్ట్ షాపుల పర్వం

- బ్రాండ్ లు వైన్ షాపులో దొరకవు, బెల్ట్ షాప్ కి వెళ్లాల్సిందేనా
- అంతా సిండి "కేటు" మాయాజాలం
- బెల్ట్ షాపులపై ఆబ్కారి శాఖ మౌనామేలా.. ?

మణుగూరు, విశాలభారతి: పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మద్యం మాఫియా మండలంలో మూడు షాపులకు అబ్కారీ శాఖ అనుమతివ్వగా ముగ్గురు మద్యం షాపు యజమానులు సిండికేట్ గా మారి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ ఊరూరా మినీ వైన్ షాపులను ఓపెన్ చేశారు. ఎనీ టైం ముందు లభించే విధంగా ఏర్పాట్లు చేసేసుకున్నారు. మద్యంషాపులకు ఒక రేటు, బెల్టాపులకు ఒక రేటు ఫిక్స్ చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. బెల్ట్ షాపులు నడపాలంటే ముందుగా వైన్ షాపులతో ఒప్పందం కుదర్చుకున్నాకే వ్యాపారం సాగించాలి లేదంటే అధికారులతో తనిఖీలు చేయిస్తానంటూ ఓ బినామీ వ్యాపారి మద్యం వ్యాపారంలో సిండి "కేటు" మాయాజాలంలో సాకేతపురి మార్క్ చూపిస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. మన వ్యాపారానికి సహకరించుకుంటే మీ మీ బెల్ట్ సంగతి అంతే అంటూ బెల్ట్ షాపుల నిర్వాహకులకు యజమాని హిత బోధ చేస్తున్నట్లు పలువురు గొలుసు కట్టు దుకాణదారులు మీడియా ముఖంగా ఆవేదన వెల్లడించారు. కాగా ఆయన కను సన్నల్లోనే మద్యం సిండికేట్ దందా సాగుతుండగా అడ్డుకోవాల్సిన అధికారులు సైతం జి హుజూర్ అంటూ ఆయనకి వత్తాసు పలుకుతూ తనిఖీలు మరసి ఆ సిండికేట్ సాకేతపురి ఇచ్చే నెలవారి మామూళ్లకే అలవాటు పడి ఆయన కనుసన్నల్లోనే అధికారులు పనిచేస్తున్నట్లుగా స్పష్టం అర్థం అవుతోంది. మండలంలో సాగుతున్న మద్యం సిండికేట్ వ్యాపారంపై పలు పత్రికలు వరుసగా కథనాలు ప్రచురించడమే కాకుండా అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అధికారులు చర్యలు తీసుకుంటామని చెబుతున్నా ఇప్పటి వరకు షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదంటే విధుల్లో వారి వైఖరి ఏంటో స్పష్టంగా అర్థమవుతుంది. మద్యం వ్యాపారులకు అబ్కారీ అధికారులకు అండర్ స్టాండింగ్ కుదిరిందనే ప్రచారంతో పాటు మండలంలో మద్యం వ్యాపారులకు బెల్ట్ షాపుల నిర్వహాకులకు లెక్క కుదిరిందని సమాచారం. మద్యం వ్యాపారం ఎలా చేసినా అడిగేందుకు అధికారులు అడ్డురారని నేను చూసు కుంటానని మద్యం డాన్ అశ్వాపురం "పెద్దన్న" అభయం ఇస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం . తమకు అడ్డు లేనప్పుడు ఎవరేం చేస్తే ఏంటీ అనే విచ్చల విడితనంతో మండలలో మద్యం సిండికేట్ రెచ్చిపోతోంది. మండలంలో మద్యం కల్తీ కూడా జరుగుతోందని కొంత మంది మందు బాబులు ఆరోపిస్తున్నారు. ఎక్కువ ధరలు కలిగిన మద్యం సీసాల్లో నీళ్లతోపాటు చీప్ లిక్కర్ మందును నింపుతూ కల్తీ దందా చేస్తున్నారంటూ పేర్కొంటుండటం గమనార్హం. లిక్కర్ కంపెనీల నుంచి నాణ్యతతో వస్తున్న బాటిళ్లు, అధిక ధరలు కలిగిన మద్యం సీసాలను కల్తీ చేస్తున్నారంటూ చెబుతుండటం గమనార్హం. ఈ సీసాల మూతలను ఒడుపుతో తొలగించి అందులో నుంచి కొంత మద్యాన్ని పక్కనబెట్టి ఆ స్థానంలో తక్కువ ధర ఉన్న చీప్ లిక్కర్ ను మిక్స్ చేస్తున్నారంటూ చెబుతున్నారు.

## ఏకగ్రీవంగా మరిపెడ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా మూడు శ్రీకుమార్
- ప్రధాన కారదర్శి గా మొగులుగాని మహేందర్



దోర్నకల్, విశాలభారతి: సోమవారం నాడు మరిపెడ మండల కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీ లో సమావేశమైన మీడియా సభ్యులు నూతన ప్రెస్ క్లబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా బోడ నాగేందర్,అధ్యక్షులుగా మూడు శ్రీకుమార్, ప్రధాన కార్యదర్శిగా మొగులుగాని మహేందర్, కోశాధికారిగా డాక్టర్.భాష్కర్ణి శ్రీనివాస్ రాజు లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తప్పెట్ల సురేష్, బానోత్ ప్రవీణ్ నాయక్ , గండి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా బాశిపంగు వెంకన్న, చిలువేరు ఉపేందర్, సమాచార కార్యదర్శి చింత వెంకన్న,ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ శ్రీనివాస్, ఈసీ మెంబర్లుగా దేవరశెట్టి లక్ష్మీనారాయణ, పులుసు సతీష్, షేక్ యాకుబ్, ఎండీ అఫ్జల్ ఖాన్, అలువాల ఉమేష్, లు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా గాడిపెల్లి శ్రీశైలం, గంధసిరి రవి వ్యవహారించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీ కుమార్ మాట్లాడుతూ మా కమిటీ ఎన్నికకు సహకరించిన ప్రతీ మీడియా మిత్రునుకి ధన్యవాదాలు తెలుపుతున్నాం, అలాగే జర్నలిస్ట్ ల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ వారి శ్రేయస్సు కోసం పాటుపడతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో,ప్రెస్ క్లబ్ సభ్యులు 25 మంది పాల్గొన్నారు.

## మహిమాన్విత క్షేత్రం త్రికుటేశ్వర ఆలయం

- కుమారునికి ఎంబిబిఎస్ లో సీటు శివుని కృప
- ఆలయంలో మొదటిసారిగా తలనీలాలు సమర్పించిన భక్తులు



విశాలభారతి,భీమదేవరపల్లి : మండలంలోని ముత్తారం గ్రామంలో కాకతీయుల కాలం నాటి సుప్రసిద్ధ ప్రసిద్ధ కట్టడం త్రికుటేశ్వర ఆలయంలో మొదటిసారిగా భక్తులు తలనీలాలు సమర్పించారు. వివరాల్లోకి వెళితే మల్లారం గ్రామానికి చెందిన గరిగె రవీందర్, సంగీతలక్ష్మి దంపతుల కుమారులు వివిధ రంగాలలో స్థిరపడినారు. త్రికుటేశ్వర ఆలయానికి కోరిన కోరికలు తీరినాయని, తమ కుమారుడికి ఎంబిబిఎస్ లో సీటు వచ్చినందున తమ కుటుంబం తలనీలాలు సమర్పించినామని రవీందర్ తెలిపారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ, త్రికుటేశ్వరునికి భక్తులు తలనీలాలు సమర్పిస్తే శిరోజాలు పాపాలకు నిలయాలని, పురాణాలు చెబుతున్నాయి. వాటిని తీసేయడం ద్వారా పాపాలను తొలగించుకుంటామని, గర్భంలో వున్న శిశువు తన తల ద్వారా భూమిపైకి వస్తాడు. శిశువుకున్న తల వెంట్రుకల్లో పూర్వజన్మకు సంబంధించిన అనేక పాపాలు వుంటాయి. అందుకనే చిన్న వయసులోనే కేశఖండన కార్యక్రమం నిర్వహిస్తారు. పాపాలను కలిగివున్నందునే శిరోజాలను 'శిరోగతాని పాపాని' అంటారని తెలిపారు. అందుకే గరిగే సుభాష్ రవీంద్ర బోస్, గరిగే వెంకట సాయి దుర్గ, రవీందర్ సంగీతలక్ష్మి తలనీరాలు సమర్పించామని అన్నారు.



# అమ్మో కోతులు

- పిల్లలు బడికి పోయి ఇంటికి వచ్చేదాకా భయమే
- కోతుల భయంతో పండ్లు కూరగాయలు చేనులో పండించే పరిస్థితి లేదు
- కోతులను అరికట్టాలని మహిళల ఆవేదన

## గ్రామాల్లో కోతుల విరంగం

అర్వపల్లి, విశాలభారతి: గ్రామాల్లో కోతుల విరగం సృష్టిస్తున్నాయి. ప్రజా ప్రభుత్వం ప్రతినిధులకు కోతులను అరికట్టాలని మహిళలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కోతుల వలన పెరట్లో కూరగాయలు పెట్టుకునే పరిస్థితి లేదని సీజన్లో ఒరుగులు చేసుకొని అప్పుడప్పుడు వండుకునేదని చింతచిగురు వనగాయ చింతపండు కరువైందని అన్నారు. కోతుల గుంపు వస్తుందని ఉన్న నాలుగు చెట్లు కొట్టేస్తే పరిస్థితి పచ్చని చెట్టు కింద కూర్చుని స్వచ్ఛమైన గాలి పీల్చే అవకాశం కూడా లేకుండా పోయిందని వాపోయారు. ఒక్క రేగి పండ్లు తప్ప మేడి పండ్లు గిన్నె పండ్లు సీతాఫలం ఏ పండు దక్కక పోయిందన్నారు. పిల్లలు బడికి పోయి ఇంటికి వచ్చేదాకా భయమేస్తుందని బుడ్డోడిని కిరాణం కొట్టుకు కూడా పంపలేక పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. నాలుగు కోళ్లుంటే అటక మీదో గడ్డివాములోనూ గుడ్ లెట్ అప్పుడప్పుడు కూర వండుకు నాలుగు కోడి పిల్లలు ఇంటిముందు తిరుగుతుండేవి అవి కూడా దక్కకపాయేనని అన్నారు. కోతుల వలన నాలుగు గింజలు చేనులో పండించుకునే ట్లు లేకుండా పోయిందన్నారు ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి చూడండి కోతులు కలిసి ఎంతోమంది వచ్చి వైద్యం చేసుకుంటున్నారు. కూరగాయలు, పండ్లు,గుడ్లు, పప్పుదినుసులు, స్వచ్ఛమైన గాలి, లేక అరకొర ఆరోగ్యంతో ఆసుపత్రుల పాలు కావలసిన పరిస్థితి కోతుల ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- బిఓసి రాష్ట్ర అధ్యక్షులు గంటా నాగయ్య



సూర్యాపేట, విశాలభారతి: సూర్యాపేట జిల్లాలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని కోరుతూ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజుకి తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్ టియు) 18 సమస్యలతో కూడిన మెమోరాండంను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్ టి యు) రాష్ట్ర అధ్యక్షులు గంటా నాగయ్య, ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో భవన నిర్మాణ రంగంలో రోజు రోజుకు కార్మిక వర్గం పెరుగుతున్నదని, ఆయన వీరికి భద్రత, చట్ట బద్ధహక్కులు అమలు చేయించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని అన్నారు. లేబర్ కార్డు లేదనే పేరుతో, రెన్యువల్ కాలేదని పేరుతో కార్మికులకు మొండి చేయి చూపడం సరికాదన్నారు. మ్యారేజి, మెటర్నిటీ గిఫ్టులకు లక్ష రూపాయలు, సాధారణ మరణానికి ఐదు లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షలు, హాస్పిటలైజేషన్ కు రోజుకు 1000 రూపాయలు చొప్పున పెంచాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏఎల్ఓ, ఏసీఎల్ లు ఇన్చార్జిలుగా కొనసాగడంతో సమస్యలన్నీ పెండింగ్ లో ఉన్నాయని, రెగ్యులర్ అధికారులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, దాసరి శ్రీనివాస్, సిహెచ్. అంజయ్య, కొండేటి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి.
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



సూర్యాపేట,విశాలభారతి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వర్గాలకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపిందన్నారు. ప్రధానంగా దళితులు, బలహీన వర్గాలు, విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో రైల్వే కోచ్ లకు నిధులుకేటాయించలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేటాయింపులు లేవన్నారు. రైతులకు పదివేల కోట్లు, ఎరువులకు 11 వేల కోట్లు సబ్సిడీ తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీకి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. నిరుద్యోగ యువతకు బడ్జెట్ లో మొండి చేయి చూపారని అన్నారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం బడ్జెట్ ను పునర్సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయింపు కోసం బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను సక్రమంగాకొనసాగించాలన్నారు. మార్చి నెల మొత్తం ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహించాలని కోరారు. ఎస్ఎల్ బి సి కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి బతుకుతెరువు కోసం వచ్చి వారుఇలా ప్రమాదాలకు గురికావడం బాధాకరమన్నారు. దీనికి కారణం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలే అని అన్నారు. ఈ ప్రభుత్వం కూడా సరైన జాగ్రత్తలు పాటించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది అన్నారు. ఈ ఘటనపై నిపుణులతో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీలతో కలిసి ప్రజా సమస్యలపై పని చేస్తామన్నారు. వామపక్షాలు, సామాజిక సంఘాలను కలుపుకొని రాష్ట్రంలో బలమైన ప్రజా ఉద్యమాలను రూపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ విస్తృతస్థాయి స్థాయి సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా సూర్యాపేటకు వచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కొత్త బస్టాండ్ వద్ద స్వాగతం పలికి వందలాది మోటార్ సైకిల్ తో సూర్యాపేట పట్టణ ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రజాసంఘాలు, మరియు వివిధ మండల కమిటీలు జాన్ వెస్లీ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
04.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

## పొత్తు ధర్మం పాటించండి..

విశాలభారతి, స్టేట్ బ్యూరో: రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్ల కోసం కాంగ్రెస్‌కు మిత్రపక్షాల నుంచి ఒత్తిడి పెరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్, సీపీఐ, టీజేఎస్ మధ్య పొత్తు కుదిరింది. ఈ మేరకు తాజాగా సీపీఐ బృందం సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ సీనియర్ నేతలు చాడ వెంకట్‌రెడ్డి, తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, పల్లె నర్సింహ బృందం పీసీసీ చీఫ్‌ను కలిశారు. తమ పార్టీ నుంచి ఒకరికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లోనే సీపీఐ ఒక సీటు కోసం తీవ్రంగా ప్రయత్నించి భంగపడింది. ఈ ఎన్నికల్లోనే సీపీఐకి ఎమ్మెల్సీ సీటు ఇస్తే దశాబ్దంన్నర తర్వాత ఉభయ సభల్లో ఆ పార్టీకి ప్రాతినిధ్యం దక్కనున్నది. పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్యే, రెండు ఎమ్మెల్సీ పదవులు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ హామీ మేరకు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల్లో ఒకటి తమ పార్టీకి కేటాయించాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. తర్వాత మరో ఎమ్మెల్సీ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. ఈ అంశంపై త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామని తెలిపారు. టీజేఎస్ కూడా తమకు ఒక ఎమ్మెల్సీ సీటు కావాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి అంతర్గతంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.



## పిహెచ్డి సబ్మిషన్ గడువు సంవత్సరం పొడగించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్ మూర్తి,

విశాలభారతి,ఓయూ: పరిశోధన గడువును ఒక సంవత్సరం పొడగించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్ మూర్తి అన్నారు. ఫిబ్రవరి 28 లాస్ట్ డేట్ లోపు తెలియజేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. విద్యార్థులు మానసిక ఇబ్బందిపడుతున్నరని విద్యార్థుల న్యాయమైన సమస్యపై తక్షణమే విసి,రిజిస్ట్రార్ స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ పీహెచ్డీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2018 నుండి 2019 వరకు కొనసాగడం. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత సంవత్సరం కరోనా రావడంతో మరో రెండు సంవత్సరాలు కోల్పోయమని అన్నారు. ఫ్రీ పీహెచ్డీ పరీక్ష 2021లో నిర్వహణ కరోనా కాలానికి యూజీసీ ఇచ్చిన 2 సంవత్సరాలు పొడిగింపు రూల్స్ ని అన్ని యూనివర్సిటీలు పాటిస్తున్నాయి,ఓయూలో కూడా పాటించాలని కోరారు. నేషనల్ ఫెలోషిప్, స్టేట్ యూనివర్సిటీలో ఫెలోషిప్ లు అందకపోవడంతో విద్యార్థులు పరిశోధనను పూర్తిచేయడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పరిశోధక విద్యార్థులు తప్పేట్ల ప్రవీణ్ కుమార్, రవి, చందు, అరుణ్ ఆదివాసీ షాగంటి రాజేష్ SSF ప్రెసిడెంట్, వెంకన్న, క్రాంతి ,రవీందర్, నరేష్విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్పులకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. బాలక్రిస్టా రెడ్డి.



విశాలభారతి, ఓయూ: ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపు కోసం జరిగే మూల్యాంకన ప్రక్రియలో అధ్యాపకులను సన్నద్ధం చేసేందుకు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఠాగూర్ ఆడిటోరియంలో మూడు రోజుల కార్యశాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.బాల కృష్టా రెడ్డి ప్రారంభించారు. ఈ జాతీయ కార్యశాలను ఓయూ ఓయూ వీసీ ప్రొ. కుమార్ తో కలిసి ముఖ్య అతిథి రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునికత కారణంగా విద్యారంగంలో సంచలన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, అందుకు అనుగుణంగా సంప్రదాయ విద్యాసంస్థలు సాంకేతికను అందిపుచ్చుకుని కాలానుగుణంగా మారాలని సూచించారు. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ ఫలితాలను మనం చూస్తున్నామన్న ఆయన ఆ తర్వాత వచ్చిన కొవిడ్ సంక్షోభం విసిరిన సవాళ్లను అధిగమించి, విద్యారంగం డిజిటల్ విద్యావిధానాన్ని అందిపుచ్చుకుందని అన్నారు. అధ్యాపకులు సైతం ఆధునికత సహకారంతో విద్యార్థులకు నైపుణ్యాలను అందించాల్సి ఉందని గుర్తు చేశారు. భవిష్యత్తు విద్యావిధానాలను అధ్యాపకులు అందిపుచ్చుకోవటం ద్వారా విద్యా సంస్థకు తగిన గుర్తింపు వస్తుందని చెప్పారు. "న్యాక్ అక్రిడిటేషన్, అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ త్రూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పవర్డ్ డిజిటల్ లెర్నింగ్" అనే అంశంపై మూడు రోజుల జాతీయ కార్యశాల ద్వారా ఓయూ పరిధిలోని ప్రతి అధ్యాపకుడికీ న్యాక్ ప్రక్రియను పరిచయం చేయటం, న్యాక్ మూల్యాంకనానికి సన్నద్ధం చేస్తున్నామని ఓయూ వీసీ ప్రొ. కుమార్ అన్నారు. న్యాక్ అక్రిడిటేషన్ నాలుగో సైకిల్ కు ఈ కార్యశాల ఉపయోగపడుతుందన్న ప్రొ. కుమార్ ,విద్యారంగంలో వస్తున్న డిజిటల్ సవాళ్లను అధిగమించేందుకు అవసరమైన సన్నద్ధతను అందిస్తుందని వివరించారు. ప్రపంచ విద్యారంగంలో కృత్రిమ మేధ విసురుతున్న సవాళ్లను అధ్యయనం చేయటం, అందుకు తగిన పరిష్కారాల ద్వారా విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. సమయాన్ని కేటాయించి ఈ సదస్సుకు హాజరైన అధ్యాపకులకు ఓఎస్డీ ప్రొ. ఎస్. జితేంద్ర కుమార్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.అంతకు ముందు ఓయూ అంతర్గత నాణ్యత, మూల్యాంకన విభాగం ఐక్యూఏసీ డైరక్టర్ ప్రొ. బి. శిరీష్ స్వాగతోపన్యాసం చేశారు. యూజీసీ వ్యవహారాల డీన్ ఆచార్య బి. లావణ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఓయూ ప్రొపెసర్స్ పాల్గొన్నారు.



## దేశానికి హైదరాబాద్ రెండో రాజధానిగా ఉండాలి

- ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్

హైదరాబాద్,విశాలభారతి: దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్ ఏర్పాటు చెయ్యాలి అనే అంశంపై సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రకాష్‌యశ్వంత్ అంబేద్కర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, జస్టిస్ చంద్రకుమార్,ప్రొఫెసర్ వెంకటనారాయణ, రిటైర్డ్ ఐఆర్ఎస్ నరసమ్మ, అద్దంకి దయాకర్ హాజరైనారు. ఈ సందర్భంగా ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ దేశ రక్షణ కోణంలో హైదరాబాద్ రెండో రాజధానిగా ఉండాలని అంబేద్కర్ బలంగా కోరే వారన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పాకిస్తాన్ సరిహద్దు నుంచి కేవలం 300 కిలోమీటర్ల దూరం ఉందని ప్రస్తావించారు. శత్రు దేశాలు రాజధాని కింత దగ్గరగా ఉండటం దేశ రక్షణకు శ్రేయస్కారం కాదని చెప్పారు.ఎప్పుడైతే దేశంలో కులం,మతం ఆధారంగా రాజకీయాలు ప్రారంభమవుతాయో,అప్పుడు దేశంలో జాతీయ నాయకుడు అనే వారే ఉండరని అప్పట్లోనే అంబేద్కర్ చెప్పారన్నారు. ఒకే భాష ఒకే రాష్ట్రం అనే సూత్రం పనికిరాదన్నారు. ఒక రాష్ట్రం ఒక భాష మాట్లాడే వారు ఉండాలన్నారు.ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. ఒకే భాష మాట్లాడే వారందరినీ చారిత్ర ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ఒకే రాష్ట్రంలోకి తీసుకొస్తే అసమానతలు పెరిగి అంతర్గత వైరుధ్యాలు పెరుగుతాయన్నారు .ఈ సమీక్ష సమావేశం ద్వారా హైదరాబాద్ రెండో రాజధానిగా ఉండాలని కొందరు మరికొందరు హైదరాబాద్ రెండో రాజధాని అయితే తెలంగాణ ఆదాయం హైదరాబాద్ కు మాత్రమే చెందే విధంగా ఉండాలన్న అభిప్రాయాలు తెలుసుకున్నాను అన్నారు. ఇందుకు అనుగుణంగా పరిపాలన పరంగా ప్రజలందరి సౌలభ్యం కొరకు తెలంగాణ ప్రజాప్రతినిధులు మేధావులు పలువురు విశ్లేషణల పరంగా తెలంగాణ ప్రాంతానికి నష్టం వాటిల్లకుండా, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తోడ్పాటుకు అన్ని విధాలుగా సమన్యాయం ఉండేటట్టు దేశ రెండో రాజధానిగా హైదరాబాద్ ఉండే విధంగా కృషి చేయాలన్నారు.



అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ

## కాలేజీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలపై చర్యలు తీసుకోవాలి.
- పరీక్షల టైంలో విద్యార్థులపై మానసిక వేదన
- డిఐఈఓకి వినతి
- పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు

సూర్యాపేట,విశాలభారతి: ఫీజుల కోసం హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులని ఇబ్బంది పెడుతున్న కార్పొరేట్ నారాయణ మరియు ఇతర ప్రైవేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డిఐఈఓకి సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి.డిఎ.స్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్రారంభం అయ్యే నేపథ్యంలో ఇదే అదనుగా చూసి కార్పోరేట్ నారాయణ మరియు ఇతర ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు ఫీజులు చెల్లించలేదని విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడం లేదని, దీని కారణంగా అనేక మంది విద్యార్థులు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే ఇలాంటి కళాశాల పైన అధికారులు కఠినంగా చర్యలు తీసుకొని, ఇంటర్మీడియట్ చదువుతున్నా ప్రతి విద్యార్థికి కాలేజ్ ఫీజ్ తో సంబంధం లేకుండా హాల్ టికెట్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేని మూలంగానే విద్యార్థులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రభుత్వం మొత్తం బకాయిలను చెల్లించాలని కోరారు. రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి కూడా కళాశాల యాజమాన్యాల కారణంగా పరీక్ష రాయకపోయినా మానసిక ఇబ్బందులకు గురైన ఎలాంటి చర్యలకు పాల్పడిన ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అలాంటి పరిస్థితులు రాష్ట్రంలో తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఇంటర్మీడియట్ బోర్డ్ పైన ఉందని వారు అన్నారు. ఈ విషయం పైన ప్రభుత్వం స్పందించకపోతే పి.డి.ఎస్.యు ఉద్యమం చేపడుతుంది అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు, మహేష్,నవీన్,పవన్, వినయ్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## లిఫ్ట్ ఇరిగేషన్ తో సాగునీరు అందుబాటులోకి వస్తుంది

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మణుగూరు, విశాలభారతి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని కుమ్మరిగూడెం గోదావరి పై ఉన్న ఆనకట్టు మరియు బీజీ కొత్తూరు పంప్ హౌస్ ను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారా ఆదినారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రివర్యులు మాట్లాడుతూ, దక్షిణ భారత దేశంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని వ్యాఖ్యానించారు. రైల్వే, నీటి వనరుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, దక్షిణ భారత రాష్ట్రాల హక్కులను పరిరక్షించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఒక్కటై నిలవాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు వివిధ పార్టీలకు చెందిన రాజ్యసభ, లోక్సభ సభ్యులు ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా విడుదల చేసిన నీరు సాయంత్రం నాటికి వైరా రిజర్వాయర్‌ను చేరుకుంటుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా, పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం,మణుగూరు, పినపాక, బూర్గంపాడు మండలాలకు మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఖరీఫ్ సీజన్ నాటికి సాగునీరు అందుబాటులోకి వస్తుందని అన్నారు తదనంతరం, బాహుబలి మోటార్ ద్వారా విడుదల అవుతున్న నీటి ప్రవాహాన్ని,ప్రాజెక్ట్ పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక , అశ్వాపురం, మణుగూరు,బూర్గంపాడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఓరుగంటి బిక్షమయ్య, పిరినకి నవీన్ , దుర్గంపూడి కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

నూతనకల్, విశాలభారతి: మిషన్ భగీరథ 20 ఎం ఎల్ డి శిల్పకుంట్ల ప్లాంట్ నందు పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ కి గత ఐదు నెలల నుండి యాజమాన్యం వేతనాలు చెల్లించకుండా పనిచేయుచుకుంటున్నాయని, దీనితో దుర్భరమైన పని పరిస్థితులను, జీవితాలను ఎదుర్కొంటున్నామని తక్షణమే పెండింగ్ వేతనాలను చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యు) అధ్యక్ష కార్యదర్శులు లంజపల్లి రమేష్, బత్తుల హరి కృష్ణ డిమాండ్ చేశారు. చిల్పకుంట్ల మిషన్ భగీరథ ప్లాంట్ మెయిన్ గేట్ ముందు కార్మికులు నిరసన వ్యక్తం చేసి మేనేజ్మెంట్కు సమస్యలతో కూడిన మెమొరాడంను అందజేశారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ గతంలో ధర్నా చేసిన సమయంలో వేతనాలు చెల్లిస్తామని కోత విధించిన వేతనాలు కూడా వర్కర్ల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని చెప్పి ఐదు నెలలు దాటిన తిరిగి అదే విధానం కొనసాగుతున్నదని యూనియన్ నాయకులు వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల ఉద్యోగుల భద్రత గురించి,వేతనాల పెంపుదల గురించి ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఐ హెచ్ పి యాజమాన్యం కార్మికుల పక్షాన ఆలోచన చేసి సకాలంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఉప్పలయ్య, గోపాల్ ,రామ కృష్ణ, రాము, సైదులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ప్యాడ్స్ , సర్టిఫికెట్స్ బహుకరణ

- ఆకినపల్లి శిరీష

జమ్మికుంట,విశాలభారతి: జమ్మికుంట ఇల్లందకుంట మండలంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో మరియు మోడల్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు పరిక్ష ప్యాడ్స్ సర్టిఫికేట్ కవర్స్ ను ఆకినపల్లి శిరీష అందజేశారు. ఈనెల 5న నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా చదివి పరిక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని అన్నారు. విద్య యొక్క గొప్పతనాన్ని తల్లిదండ్రుల కష్టాన్ని విద్యార్థులకు వివరించారు. మనమందరం గొప్పగా బ్రతకాలంటే రేపు మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమని చెప్పి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్త ఆకినపల్లి శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 5న వల్లాలకు రావాలని ఎంపీకి ఆహ్వానం

శాలిగౌరారం,విశాలభారతి: శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి శంభులింగేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి నవరాత్రి ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికను సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మార్చి 5న బుధవారం ఉదయం స్వామివారికి అమ్మ వారికి,అభిషేక కార్యక్రమాలు అలంకరణ, శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ,మాన్యు సూక్త పారాయణం సిద్ధి లేపనం, దర్శనములు చేయనున్నారు. మధ్యాహ్నం శ్రీ ఆంజనేయ స్వామి వారి ప్రభలు గ్రామ భజన భక్తులచే మహిళా కోలాట బృందాలచే గ్రామ ప్రజలచే ప్రదక్షిణలు, ఆంజనేయస్వామి దేవాలయం వద్ద పులిహోర ప్రసాదం వినియోగం చేయనున్నారు. రాత్రి 8 గంటలకు దేవాలయ ప్రాంగణం లో సాంస్కృతి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు నరిగే అంజి తదితరులు ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
04.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## విద్యార్థులకు అపార్ కష్టాలు

విశాలభారతి, నేషనల్ బ్యూరో: దేశవ్యాప్తంగా ప్రభుత్వ,కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో కేజీ నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు ఒకే గుర్తింపు కార్డు ఉండాలన్న లక్ష్యంతో కేంద్రం 'అపార్' కార్డును అందిస్తోంది. ఆన్‌లైన్‌లో సంబంధిత వివరాల నమోదుకు రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లోని విద్యాసంస్థలు అష్టకష్టాలతో ఇబ్బందులు పడుతున్నాయి. కర్ణాటక, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర మరికొన్ని రాష్ట్రాల్లో అపార్ కార్డులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే విద్యార్థులకు ఇచ్చాయి. తెలంగాణలో మాత్రం ఆన్‌లైన్ నమోదులో సమస్యలు ఎదురవుతున్నాయి. ఆధార్ కార్డు, పాఠశాల రికార్డుల్లో ఒకలా ఉంటేనే వివరాలు నమోదు చేస్తున్నప్పుడు విద్యార్థుల పేర్లు, అడ్రస్, తల్లిదండ్రుల పేర్లలో స్వల్ప మార్పులు ఉన్నా సాఫ్ట్‌వేర్ తీసుకోవడం లేదు. ఎల్‌కేజీ, ఒకటో తరగతిలో చేర్పించేటప్పుడు ఇంటి పేరు లేకుండా పేరు రాయించడం, ఆధార్ కార్డులో ఇంటి పేరు నమోదు చేయించడంతో స్కూల్ రికార్డుల ప్రకారం ఆధార్ కార్డులో పేరు ఉండకపోవడంతో నమోదు కావడం లేదు. విద్యార్థుల పేర్లను తెలుగులో రాసేప్పుడు ఒక విధంగా ఇంగ్లీష్‌లో రాసేప్పుడు మరోలా ఉండటం, ఆధార్ కార్డులో ఇంకోలా ఉండటంతోనూ సమస్యలు వస్తున్నాయి. శ్రీనివాస్ అన్న పేరును పాఠశాల రికార్డులో 'SRI' (శ్రీ) అని రాసుంటే ఆధార్‌లో 'SREE' (శ్రీ)అని ఉంటోంది. ఆధార్ కార్డులో ఉన్నట్టుగానే పాఠశాల రికార్డులో మార్పు చేయాలంటే తల్లిదండ్రుల సమ్మతి పత్రం సమర్పించాలని సూచనలు చేస్తున్నారు.



## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణికి 57 ఫిర్యాదులు
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

ఇబ్రహీంపట్నం,విశాలభారతి: ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగర కలాన్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 57 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ- 34, ఇతర శాఖలు - 23, మొత్తం 57 దరఖస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## జిన్నారంలో శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

- ప్రత్యేక పూజలు నిర్వహించిన కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు,విశాలభారతి జిన్నారం మండల కేంద్రంలో శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలలో దేవతా విగ్రహ ప్రతిష్ఠ ఎంతో పవిత్రమైనదని చెప్పారు. గ్రామంలోని భక్తుల నమ్మకానికి, సామూహిక శక్తికి ఇది ప్రతీక అని చెప్పారు. ప్రజల అందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బీరంగూడ గుట్ట ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కన్న తల్లిని కడతేర్చిన కసాయి కొడుకు

- ఆస్తి కోసం తరచూ తల్లిదండ్రులతో గొడవ
- మద్యానికి బానిసై..తల్లిపై కత్తితో దాడి
- చికిత్స పొందుతూ మృతి చెందిన తల్లి



పటాన్ చెరు,విశాలభారతి: నవమసాలు మోసి కని పెంచిన తల్లినే కత్తితో పొడిచి పొట్టన పెట్టుకున్నాడో కసాయి కొడుకు. మద్యానికి, మారకద్రవ్యాలకు బానిసై కన్న తల్లిని కత్తితో పొడిచాడు. ఈ సంఘటనలు తీవ్ర గాయాలై తల్లి మృతి చెందిది. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. కొల్లూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లాపూర్కు చెందిన నవారి మల్లారెడ్డి, రాధిక (52) దంపతులు స్థానికంగా ఉన్న దివినో విల్లాస్లో కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నారు. మల్లారెడ్డి, రాధిక దంపతులకు సుధీర్ రెడ్డి, కార్తిక్ రెడ్డి ఇద్దరు కొడుకులు. పెద్ద కుమారుడైన సుధీర్ రెడ్డి వివాహం గత నవంబర్ నెలలో జరగగా అందరూ కలిసి ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. చిన్న కుమారుడైన కార్తిక్ రెడ్డి (26) గత కొన్ని రోజులుగా చెడు అలవాట్లకు బానిసై కుటుంబ సభ్యులను వేధిస్తున్నాడు. తాగుడుకు బానిసైన కార్తిక్ను తన అన్న పెళ్లికి ముందు కోయంబత్తూర్లో ఉన్న రీబ్యాబిటేషన్ సెంటర్లో కూడా అడ్మిట్ చేశారు. రెండు నెలల క్రితం అక్కడి నుండి వచ్చిన కార్తిక్ ఆస్తులు పంచాలని నిత్యం తల్లిదండ్రులతో గొడవకు దిగేవాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి కూడా తన తల్లి రాధికతో ఆస్తి పంచాలని తీవ్ర వాగ్వాదానికి దిగాడు. తనకు ఆస్తి పంచకపోతే అందరినీ చంపేస్తానని కూడా బెదిరించాడు. గొడవ అనంతరం ఎవ్వరి గదుల్లో వారు పడుకోగా సోమవారం తెల్లావారు జామున 5 గంటలకు రాధిక బెడ్రూంలోకి వెళ్లిన కార్తిక్ తన వెంట తెచ్చుకున్న కత్తితో తల్లిపై విచక్షణా రహితంగా దాడి చేశాడు. మొత్తం తొమ్మిది చోట్ల పొడవడంతో రాధిక తీవ్ర రక్త స్రావంతో అక్కడే కుప్పకూలింది. వెంటనే కుటుంబ సభ్యులు స్థానికుల సహకారంతో రాధికను నల్లగండ్లలోని సిటిజన్ హాస్పిటల్కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం 11 గంటలకు రాధిక మృతి చెందింది. సమాచారం అందుకున్న కొల్లూర్ సీఐ రవీందర్ దివినో విల్లాస్ వద్దకు చేరుకొని విచారణ చేపట్టారు. మృతురాలి భర్త మల్లారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. తల్లిని హత్య చేసిన కార్తిక్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, త్వరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు. అందిరితో కలుపుగోలుగా ఉండే రాధిక తన కన్న కొడుకు చేతులోనే హత్యకు గురికావడంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు.



జర్నలిస్ట్ ప్రణయ్ ముదిరాజ్ జన్మదిన వేడుకల్లో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్.

## ఘనంగా జర్నలిస్ట్ ప్రణయ్ ముదిరాజ్ బర్త్ డే వేడుక

శేరిలింగంపల్లి- విశాల భారతి టీయూడబ్ల్యూజే ఐజేయు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్,సీనియర్ జర్నలిస్ట్ ప్రణయ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి సలీం పాషాలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేయించి ఒకరికి ఒకరు తినిపించుకుని ప్రణయ్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాధవరెడ్డి,ధూపం ప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు దొడ్ల శ్రీనివాస్,కోశాధికారి వరుణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యాసిన్,కార్యదర్శి సాద నరేష్,కార్యవర్గ సభ్యులు శంకర్, మహేందర్, జర్నలిస్టులు భూమేష్, విజయ్ ప్రవీణ్ నరసింహసాగర్, ప్రవీణ్ కుమార్,శశికాంత్,షఫీ,షకీల్, బసవరాజ్, ప్రభాకర్ రెడ్డి, సాల్వడర్, సీనియర్ జర్నలిస్టు నగేష్,తదితరులు పాల్గొన్నారు.



## మామిడిపండ్ల సీజన్ లో సమస్యలు లేకుండా చూస్తాం

- రైతుల ప్రయోజనాలే ముఖ్యం.
- మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి
- మామిడి సీజన్ కి సంబంధించి అన్ని విభాగాల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం

పెద్ద అంబర్ పేట్,విశాలభారతి: బాటసింగారం పండ్ల మార్కెట్ లో మామిడి పండ్ల దిగుమతులు వస్తున్న నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం కార్యాలయం ఆవరణలో మామిడి వ్యాపారస్తులు,సంబంధిత అన్ని శాఖల అధికారులు,మార్కెట్ సిబ్బంది, పాలకవర్గం తో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మామిడి వ్యాపారులు సీజన్ లో ఎదుర్కొంటున్న సమస్యలను,సలహాలను తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మామిడి దిగుమతులు ఎగుమతులు బాటసింగారం పండ్ల మార్కెట్ లో జరుగుతున్నాయని..ఈ సంవత్సరం ఎటువంటి సమస్యలు లేకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ అంజిరెడ్డి,ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు,ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి,మార్కెట్ వైస్ చైర్మన్ CH,బాస్కర చారి,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి L,శ్రీనివాస్,పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు,రఘుపతి రెడ్డి,జైపాల్ రెడ్డి,అంజయ్య,లక్ష్మి,నరసింహ,గోవర్ధన్ రెడ్డి,నవరాజ్,గణేశ్ నాయక్,మచ్చేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీం తో పాటు మార్కెట్ కమిటీ అధికారులు,పలువురు వ్యాపారులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## హృదయ విదారకఘటన .. భార్య కళ్లెదుటే భర్త మృతి

- సాగర్ రహదారుపై ఘోర రోడ్డు ప్రమాదం



ఇబ్రహీంపట్నం,విశాలభారతి: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన హృదయ విదారకఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా , మర్రిగూడం మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన మైలారం జంగయ్య (27) వృత్తి డ్రైవర్ ఆయన భార్య పార్వతమ్మ (25), కూతురు అశ్విత (9) కలిసి బైక్ పై అగపల్లి నుండి ఇబ్రహీంపట్నం వైపుకు వెళ్తుండగా జేబి వెంచర్ వద్దకు రాగానే కోపూరి నర్సింగరావు ఇబ్రహీంపట్నం నుండి అగపల్లి వైపు వెళ్తుండగా నిర్లక్ష్యంగా వేగంగా కారు నడుపుతూ ఎదురుగా వెళ్లి బైక్ ను బలంగా ఢీ కొట్టడంతో బైక్ పై ఉన్న వారు గాల్లో ఎగిరి కింద పడ్డారు. దీంతో జంగయ్య తీవ్ర రక్త స్రావం అవ్వడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. అతని భార్య, కుతురుకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు..



## ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి

- హనుమాన్ _ఫిట్నెస్ -ఎరా ప్రారంభోత్సవం
- పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

పెద్ద అంబర్ పేట్,విశాలభారతి: హయత్ నగర్ డివిజన్ మదర్ డైరీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ _ఫిట్నెస్ _ఎరా ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా హయత్ నగర్ మరియు మన్సూరాబాద్ డివిజనల్లా కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి , కొప్పుల నరసింహారెడ్డి , హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఫిట్నెస్ సెంటర్ ప్రారంభోత్సవం అనంతరం ఫిట్నెస్ సెంటర్ లోని పరికరాలను అన్ని పరిశీలించారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ శరీర సౌష్టవానికి ఆరోగ్యానికి వ్యాయామం చేయడం అందరికీ తప్పనిసరని. ప్రతిరోజు కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని, కాలనీ వాసులకు అందుబాటులో ఉండే విధంగా ఫిట్నెస్ సెంటర్ ఏర్పాటుచేసిన హనుమంత్ కి వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను , ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్ ,నాయకులు లక్ష్మి దాస్ , అరుణ్, బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
04.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# ఆర్య వైశ్య సంఘం నూతన కార్యాలయం ప్రారంభం

**కూకట్ పల్లి, విశాలభారతి:**

శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని మాదాపూర్ డివిజన్లో సోమవారం వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆర్య వైశ్య సంఘం నూతన కార్యాలయ గృహ ప్రవేశ కార్యక్రమ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ కార్యవర్గ సభ్యులను జీవీఆర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నేరేడుచర్ల, విశాలభారతి:**

మండలంలోని మేడారం గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషాధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కె పరశురాములు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల కుటుంబాలకు రాందేవ్ అస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం

- 5లోపు పేర్లు నమోదు చేసుకోవాలి
- టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు



**కూకట్ పల్లి విశాల భారతి:**

జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం రాందేవ్ రావు ఆస్పత్రి ఆధ్వర్యంలో చేయనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 9 న కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అస్పత్రి ప్రాంగణంలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో వార్త సేకరణల కోసం ఎన్నో ఒత్తిడి లకు గురవుతూ జర్నలిస్టులు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అనారోగ్య సమస్యలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాందేవ్ రావు ఆస్పత్రి యాజమాన్యం జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించడమే కాకుండా సంబంధిత డాక్టర్లతో పర్యవేక్షణ చేయించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. వైద్య పరీక్షలలో గుండె, కిడ్నీ, లివర్ లకు సంబంధం ఉన్న అన్ని రకాల రక్త పరీక్షలు, ఎముకల కు సంబందించిన పరీక్షలు, షుగర్, క్యాన్సర్ స్క్రినింగ్, మహిళలకు అన్ని రకాల గైనిక్ పరీక్షలు, కండ్లు, దంతాల పరీక్షలతో కలిపి సుమారు రూ. 30 వేల ఖర్చుతో కూడిన వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. వైద్య పరీక్షలు చేసుకోదలచినవారు మార్చి 5వ తేదీ లోపు తమ పేరు, కుటుంబ సభ్యుల వివరాలు , పత్రిక పేరు, ఫోన్ నెంబర్ నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన మనవి చేశారు. మర్చి 9 న ఆదివారం ఉదయం 6 గంటల నుంచి వైద్య పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు అందరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



సభ్యత నమోదులో పాల్గొన్న జర్నలిస్టులు.



సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటున్న సీనియర్ జర్నలిస్టు సాద నరేష్.

# టీయూడబ్ల్యూజే ఐజేయూ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

- జిల్లా వ్యాప్తంగా జోరుగా సభ్యత్వ నమోదు
- శేరిలింగంపల్లిలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

త్వరలో జరగనున్న టీయూడబ్ల్యూజే ఐజేయూ రంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల ఒకటో తేదీ నుండి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు చేపట్టినట్లు,మంచి స్పందన లభించిందన్నారు. త్వరలో జిల్లా మహాసభలు నిర్వహించాలని ఇటీవలే జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించచనున్నట్లు,అందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గములో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్టుల జాబితాను సిద్ధం చేసి ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా నూతనంగా యూనియన్ లో చేరిన వివిధ మీడియా సంస్థలకు చెందిన విజయ్, భూమేష్, షకీల్,శశి,ప్రవీణ్,షఫీ, శ్రీనివాస్,ఖాజా తదితరులకు శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా సభ్యత్వాన్ని అందించారు .ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శి దూపం ప్రసాద్, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ మాధవ రెడ్డి ప్రెస్ క్లబ్ ,వైస్ ప్రెసిడెంట్లు ప్రణయ్ ముదిరాజ్, శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యాసీన్,కోశాధికారి వరుణ్,కార్యదర్శి సాద నరేష్, నాగరత్నం, ప్రవీణ్ కార్యవర్గ సభ్యులు శంకర్,నర్సిహ్మా, షర్ఫ్యుద్దీన్,మహేందర్, బస్వరాజ్, ప్రభాకర్ రెడ్డి, సాల్వడార్,సీనియర్ జర్నలిస్ట్ నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# అభ్యసన సామగ్రి పంపిణీ

- చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి




**పటాన్ చెరు,విశాలభారతి:**

క్షత్రియ యూత్ ఫెడరేషన్ (కేవైఎఫ్) హైదరాబాద్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు గారు పేరు మీద ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి చదువుతున్న 3500 విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిదిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో క్షత్రియ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్దులకు ఎగ్జామ్ ప్యాడ్, జామెట్రీ బాక్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ మునిసిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు సామాగ్రిని అందజేశారు. మాజీ వార్డ్ కౌన్సిలర్ సదువు మల్లేష్, పాటశాల సిబంది, క్షత్రియ ఫెడరేషన్ సభ్యులు సుధీర్ రాజు, చైతన్య వర్మ, జంపన ప్రశాంత వర్మ, రవితేజ వర్మ, కిరణ్ వర్మ, కృష్ణంరాజు, వత్సవాయి రామ రాజు, చిలువురి సతీష్ రాజు, పవన్ రాజు, నడింపల్లి కృష్ణంరాజు, పెర్రరాజు వర్మ, త్రినాధ్ వర్మ, శ్రీనివాస్ రాజు, రామకృష్ణ రాజు, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్.

# మియాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తాం

- కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీల గార్డెన్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణం పనులను జిహెచ్ఎంసి అధికారులు,కాలనీ వాసులతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీల గార్డెన్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీరోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు.నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.ప్రజలకు స్వచ్ఛమైన చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు.పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పీఏసీ చైర్మెన్ ఎంఎల్ఏ ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, డివిజన్ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎ.ఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్,స్థానిక నాయకులు సంతోష్,నరేష్ నాయక్,కాలనీ వాసులు ఫణి కుమార్,చేతన్,కుమార్, గోపాల్,జశ్వంత్,నాగేశ్వరావు, ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.




ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్న జడ్సీ ఉపేందర్ రెడ్డి.

# ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

ప్రజావాణిలో వెలువడిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జెడ్సి ఉపేందర్ రెడ్డి అధికారులు ఆదేశించారు.శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జోనల్ కార్యాలయంతో పాటు శేరిలింగంపల్లి,చందానగర్, యూసుఫ్ గూడా, పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి. ఇందులో జోనల్ కార్యాలయంలో 3, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో డిసి మోహన్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

# ఎల్ఆర్ఎస్ ప్లాట్లకు క్రమబద్ధీకరణ షురూ

- ఈ నెల 31లోగా క్రమబద్ధీకరణ రుసుం చెల్లించి న వారికి 25 శాతం రాయితీ
- ఎల్ఆర్ఎస్ స్కీంను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వెల్లడి



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

ఎల్అర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 31లోగా క్రమబద్ధీకరణ రుసుం చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ సి .నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఎల్అర్ఎస్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమ లేఔట్ లోని ఫ్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజ్ స్కీం)ను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మండల స్థాయి మున్సిపాలిటీ స్థాయిలలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లు అక్రమ లేఅవుట్లుచేసిన లేఅవుట్ యజమానులతో సమావేశం నిర్వహించి ప్రతి ఫ్లాట్ దారున్ని ఎల్ఆర్ఎస్ సద్వినియోగం చేసుకునేలా చేయాలని అన్నారు. ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ఆడియో రికార్డింగ్ చేసే స్వచ్ఛ ఆటోల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించారు.

ఎల్ఆర్ఎస్ అప్లై చేసిన లబ్ధిదారులకు ఎల్ఆర్ఎస్ రుసుము ఈ నెల 31 ఈ ఏడాది లోపు రుసుం చెల్లించినట్లయితే 25 శాతం తగ్గింపు ఉంటుందని లబ్ధిదారులకు అవగాహన కల్పించి పెద్ద ఎత్తున చదివి వినియోగం చేసుకునేలా చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులు లే అవుట్లకు సంబంధించి మండల స్థాయిలో రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ వారు ఎప్పటికప్పుడు పరిశీలించి దరఖాస్తులను డిస్పోస్ చేయాలని సూచించారు.



విజయ దుర్గ అమ్మవారికి పూజలు చేస్తున్న కార్పొరేటర్లు.

# ఘనంగా శ్రీ విజయదుర్గ ఆలయ వార్షికోత్సవం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

మియాపూర్ డివిజన్ పరిధిలోని హై టెన్షన్ లైన్ లోని శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయ 18వ వార్షికోత్సవ కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావుతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ మేరకు అమ్మరిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొణిదేల కృష్ణ రావు, విజయ లక్ష్మి, రామచంద్రన్, పవన్ కుమార్, సురేంద్ర బాబు,రాంబాబు,మల్లికా, ఉమ, సంతోష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# బురదలో జారి పడిన హీరోయిన్!





## నాని ఒరిజినల్ మాస్ చూపిస్తాడా..?

న్యాచురల్ స్టార్ నాని ప్యారడైజ్ ఫస్ట్ గ్లింప్స్ చూసిన ఆడియన్స్ అంతా కూడా ఒకింత షాక్ కి గురవుతున్నారు. ఏంటి అష్టా చమ్మాతో కెరీర్ మొదలు పెట్టిన ఆ నానినేనా ఇలా మాస్ విధ్వంసానికి సిద్ధమయ్యాడు అనిపిస్తుంది. కెరీర్ లో ఒక్కో మెట్టు ఎక్కుతూ పర్ఫెక్ట్ ప్లానింగ్ తో దూసుకెళ్తున్నాడు నాని. ఐతే నాని అంటే మన పక్కింటి కుర్రాడిలా అనిపించే ఒక మంచి అబ్బాయిగా అనుకున్నాం. కెరీర్ మధ్యలో జెండాపై కపిరాజు, పైసా అంటూ కొన్ని ప్రయోగాలు చేసినా అవి రివర్స్ లో కొట్టాయి. అయినా సరే పట్టువదలని విక్రమార్కుడిగా నాని ప్రయత్నాలు చేస్తూనే వచ్చాడు. ఇక వరుస క్రేజీ సినిమాలతో అదరగొడుతూ వచ్చిన నాని దసరా సినిమాతో ఆడియన్స్ కు షాక్ ఇచ్చాడు. దసరా ముందు వరకు నాని వేరు దసరా తర్వాత నాని వేరు అనిపించాడు. శ్రీకాంత్ ఓదెల ఏ ముహూర్తాన దసరా కథను నానికి చెప్పాడో కానీ ధరణి పాత్రలో నాని దుమ్ముదులిపేశాడు. ముఖ్యంగా తను మాస్ సినిమాలు చేస్తే ఎలా ఉంటుందో శాంపిల్ చూపించిన నాని ఇక మీదట అదే మేనియా కొనసాగించాలని ఫిక్స్ అయ్యాడు. ఈ క్రమంలో నాని శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ లో రెండో సినిమాగా ప్యారడైజ్ వస్తుంది. ఈ సినిమాలో నాని మరోసారి తన మాస్ ర్యాంపేజ్ చూపించబోతున్నాడు. ముఖ్యంగా రిలీజైన ప్యారడైజ్ గ్లింప్స్ చూసిన ఆడియన్స్ మైండ్ బ్లాక్ అయ్యింది. నాని లోని ఒరిజినల్ మాస్ ని బయటకు తీస్తే ఇలా ఉంటుందా అనుకుంటున్నారు. దసరాతో కొద్దిపాటి మాస్ హీరోగా మారిన నాని ప్యారడైజ్ తో పూర్తి స్థాయిలో మాస్ విధ్వంసం చూపించబోతున్నాడు. నాని నుంచి ఈ రేంజ్ మాస్ బొమ్మని ఎవరు ఊహించలేదు. గ్లింప్స్ తోనే ప్యారడైజ్ నెక్స్ట లెవెల్ లో ఉండబోతుందని చెప్పేలా చేశారు. నాని ప్యారడైజ్ లో కథ గురించి చూచాయగా ఇదొక కాకి జాతి కథ అంటూ చాలా మంచి పాయింట్ నే టచ్ చేశాడు. నాని కచ్చితంగా ఈ సినిమాతో ఇదివరకు ఎప్పుడు చూడని.. అసలు ఎవరు ఊహలకు అందని విధంగా మాస్ పాత్రలో కనిపించనున్నారు. మరి గ్లింప్స్ తోనే అరుపులు పెట్టించిన ఈ ప్యారడైజ్ బాక్సాఫీస్ పై ఎలాంటి హంగామా చేస్తుందో నెక్స్ట మార్చిలో తెలుస్తుంది.

## మహేష్ కి తమిళ్ దర్శకుడి రిక్వెస్ట్..

తమిళ దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈమధ్యనే డ్రాగన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, కయదు లోహార్ హీరోయిన్స్ గా నటించారు. ఐతే ఈ సినిమా తెలుగులో రిటర్న్ ఆఫ్ డ్రాగన్ గా తెలుగులో రిలీజైంది. తమిళ్ లోనే కాదు తెలుగులో కూడా ఈ సినిమా సూపర్ హిట్ అందుకుంది. లవ్ టుడే తర్వాత ప్రదీప్ రంగనాథన్ డైరెక్షన్ చేసిన డ్రాగన్ కూడా యూత్ ఆడియన్స్ కి బాగా నచ్చేసింది. ఈ సినిమా కలెక్షన్స్ 100 కోట్లు కలెక్ట్ చేసి సరికొత్త సెన్సేషన్ గా మారాయి. ఐతే ఈ సినిమా తెలుగు వెర్షన్ కు ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ తో చిత్ర యూనిట్ ఫుల్ ఖుషి అయ్యింది. అందుకే తెలుగులో కూడా సక్సెస్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సక్సెస్ మీట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్ తో పాటుగా డైరెక్టర్ అశ్వత్ మారిముత్తు ఇంకా నిర్మాతలు మైత్రి డిస్ట్రిబ్యూటర్స్ పాల్గొన్నారు. సినిమాని ప్రేక్షకులు ఆదరించిన తీరుపై డైరెక్టర్ క్రేజీ కామెంట్స్ చేశాడు. అంతేకాదు మీడియాకు అశ్వత్ ఒక స్పెషల్ రిక్వెస్ట్ కూడా చేశాడు. అదేంటి అంటే తన ఫస్ట్ సినిమా ఓ మై కడవులే సినిమాను సూపర్ స్టార్ మహేష్ చూసి ట్వీట్ చేయగా ఆ సినిమా గురించి అందరు మాట్లాడారని. ఆ సినిమా ఓరి దేవుడాగా చేశానని ఐతే డ్రాగన్ సినిమా మహేష్ బాబు చూసేలా ఆయన దాకా తన ఈ రిక్వెస్ట్ ని తీసుకెళ్లాలని అన్నారు అశ్వత్. మహేష్ సార్ ఈ సినిమా చూడాలన్నది తన కోరిక అని అన్నాడు అశ్వత్. మొత్తానికి తన సినిమాను మొదట గుర్తించి ట్వీట్ వేసిన మహేష్ ని అశ్వత్ మర్చిపోలేదు. మహేష్ ట్వీట్ చేసిన తర్వాతనే ఆ సినిమా గురించి ఎక్కువమందికి తెలిసింది. 2020 లో వచ్చిన ఓ మై కడవులే సినిమా సూపర్ హిట్ అవ్వడంతో తెలుగులో ఆ సినిమాను ఓరి దేవుడాగా రీమేక్ చేశారు. విశ్వక్ సేన్ హీరోగా నటించిన ఆ సినిమా కూడా యూత్ ఆడియన్స్ ని ఆకట్టుకుంది. ఐతే డ్రాగన్ సినిమా మాత్రం యూత్ ఆడియన్స్ కు బాగా కనెక్ట్ అయ్యింది. సినిమా ఇప్పటికే 100 కోట్లు కలెక్ట్ చేయగా ఇంకా చాలా చోట్ల బాగానే రన్ అవుతుంది. అశ్వత్ మారిముత్తు సినిమా అంటే యూత్ కి కచ్చితంగా కనెక్ట్ అయ్యేలా ఉంటుందని అనిపించేలా చేసుకున్నాడు. ప్రదీప్ కాంబినేషన్ లో ఐతే ఇక 100 కోట్ల దాకా రాబట్టి ఈ కాంబినేషన్ స్టామినా ఏంటన్నది ప్రూవ్ చేసింది.




బాలీవుడ్ బ్యూటీ భాగ్య శ్రీ బోర్సే టాలీవుడ్ కి సుపరిచితమే. 'యారియాన్ 2' తో బాలీవుడ్ లో లాంచ్ అయిన అమ్మడు అటుపై టాలీవుడ్ కి ప్రమోట్ అయింది. `మిస్టర్ బచ్చన్` లో మాస్ రాజా రవితేజకి జోడీగా నటించింది. కానీ తొలి సినిమా ప్లాప్ ఇచ్చినా? నటిగా పాస్ అయింది. వచ్చిన అవకాశంతో ట్యాలెంటెడ్ గా నిరూపించుకుంది. దీంతో సొగసరికి మరో రెండు అవకాశాలు వరించాయి. ప్రస్తుతం 'కింగ్ డమ్', 'కాంత' చిత్రాల్లో నటిస్తోంది. తాజాగా అమ్మడు చిన్న నాటి సంగతుల్ని గుర్తు చేసుకుంది. చిన్నప్పుడు బొద్దుగా ఉండేదట. దీంతో టీనేజ్ కి వచ్చేసరికి బాగా లావుగా తయారైందట. అమ్మ డాన్స్ టీచర్ కావడంతో ఇతర పిల్లలతో పాటు తాను కూడా డాన్సు నేర్చుకునేదట. కానీ లావుగా ఉండటంతో డాన్సు సరిగ్గా చేయలేకపోయేదట. దీంతో తోటి పిల్లలు చూసి ఎగతాళి చేసేవారట. ఆ మాటలకు కోపం, ఏడుపు తన్నుకొచ్చేదట. దీంతో ఎలాగైనా మంచి డాన్సర్ కావాలని ఓ లక్ష్యంతో డాన్సు నేర్చుకున్నట్లు తెలిపింది. అలాగే కెరీర్ లో ఓ చేదు జ్ఞాపకంగా దాచుకోకుండా చెప్పేసింది. కాలేజీకి నడుచుకుంటూ వెళ్తుండగా క్యాంటీన్ ముందు బురదలో జారి పడిందట. దీంతో అందరూ చూసి పగలబడి నవ్వుకున్నారట. ఆ సంఘటన గుర్తుకు వచ్చినప్పుడల్లా చాలా అసౌకర్యంగా పీలవుతుందట. చాలా ఇబ్బందిగానూ ఇప్పటికీ ఆ సన్నివేశాన్ని ఫీలవుతుందని తెలిపింది. అలాగే భాగ్య శ్రీ మంచి స్పోర్ట్స్ ఉమెన్ అని కూడా. చిన్నప్పుడు స్కూల్లో కన్నా ప్లే గ్రౌండ్ లోనే ఎక్కువగా గడిపేదట. అలాగని చదవని విద్యార్థిని కాదంటుంది. చదువులోనూ మంచి మార్కులే సంపాదించానంటోంది. బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, ఖోఖో, జావెలిన్ త్రో, లాంగ్‌జంప్, రన్నింగ్ ఇలా అన్ని ఆటల్లోనూ ముందుండేదట. అలాగే మంచి ప్రకృతి ప్రేమికురాలు కూడా. ఖాళీ దొరికితే అడవులు చుట్టేయడం, ట్రెకింగ్ కి వెళ్లడంకి వెళ్లడం చిన్ననాటి నుంచి ఉన్న హాబీగా పేర్కొంది.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.